మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## ఆకట్టుకున్న ఎలా ఉన్నారు ? స్కిట్

**పటాన్‌చెరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటిస్ అండ్ సోషల్ సెన్సెస్లోని మానసిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఎలా ఉన్నారు పేరుతో ఆకర్షణీయమైన స్కిట్లు ప్రదర్శించారు. కళలు, ప్రదర్శనల విభాగం సహకారంతో నిర్వహించిన ఈ స్కిట్లో మాటలే కాకుండా భావాలను, భావోద్వేగాలను, మానసిక స్థితి మెదడుపై వాటి ప్రభావాలను చూపెలా సాగింది. అసిస్టెంట్ ప్రొఫెసర్ రమిత్ రమేష్ మార్గదర్శనంలో ప్రతిభావంతులైన ఎం.సాయి స్పందన, ఐషాని, ఆధ్యా రాకేష్, యామిని పద్మప్రియ,గ్రీష్మ, పవన్, శశాంక్ కశ్యప్, నిర్మా చౌదరి, ఈ అపూర్వ ప్రదర్శనను రూపొందించారు. డివెజ్డ్ థియేటర్ అనేది ఒక సహకార ప్రక్రియ ఇది సమిష్టి ప్రదర్శనను సృష్టిస్తుంది. భాగస్వామ్య పద్ధతుల ద్వారా సమిష్టి ప్రయోగాలు, కదలికలను మెరుగుపర్చడం ద్వారా ఒకదానికొకటి జోడించబడిన అనుభూతిని సృష్టించి ప్రేక్షకులు వాటికి సొంత అర్థాన్ని అన్వయించుకునేలా చేస్తుంది. గీతం హైదరబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డిఎస్ రావు, ఆంగ్ల విభాగదిపతి ప్రొఫెసర్ డిఆర్పి చంద్రశేఖర్, సెక్షాలజి అసిస్టెంట్ ప్రొఫెసర్ దుర్గేష్, నందినీ, పలువురు అద్యాపకులు, విద్యార్థులు ఈ స్కిట్ను తిలకించి ప్రదర్శకులను అభినందించారు.

## ఎన్నికల వేళ బైండోవర్ కలకలం

**పాపన్నపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**
ఎన్నికల వేళ సర్పంచులను బైండోవర్ చేస్తుండటంతో నాయకుల్లో కలకలం మొదలైంది. పాపన్నపేట మండలంలో బుధవారం పలువురు సర్పంచులను బైండోవర్ చేయడానికి ఆధార్ కార్డు తేవాలని ఎస్ఐ మహిపాల్‌రెడ్డి కోరడంతో సర్పంచులు మండి పడ్డారు. తమకు ఎలాంటి నేర చరిత్ర లేకున్నా కేసులు నమోదు కాకున్నాన బైండోవర్ ఎలా చేస్తారని మల్లంపేట సర్పంచి బాపురెడ్డి ప్రశ్నించారు. మండలంలో మొత్తం 14 మంది బైండోవర్ చేయాల్సిందిగా ఆదేశాలు తమకు వచ్చాయని, ఎస్ఐ మహిపాల్‌రెడ్డి తెలిపారు.
ఎన్నికల్లో గోడవలు జరగడానికి అవకాశం ఉన్న గ్రామాల సర్పంచులను తహశీల్దార్ ముందు బైండోవర్ చేయనున్నట్లు ఆయన తెలిపారు. కాగా మండలానికి చెందిన మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డితో పాటు అధికార ప్రతిపక్ష సర్పంచులు మాజీ సర్పంచులు ఉన్నట్లు తెలిపారు.



శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు

## 'ఎలక్ట్రానిక్ ఓటింగ్, వివిప్యాట్స్'పై అవగాహన ఉండాలి

కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
శాసనసభ సాధారణ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వి.వి.ప్యాట్స్ వినియోగం తీరుపై సంపూర్ణ అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ సజావుగా ప్రశాంతగా నిర్వహించేందుకు ప్రిసెండింగ్ అఫీసర్స్, సెక్టర్ అధికారులకు వి.వి.ప్యాట్స్ మిషన్, బాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్లపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పోలింగ్ ప్రారంభించుటకు ముందు మాక్ పోలింగ్ నిర్వహించు విధానం, ఈవిఎంలు, వి.వి. ప్యాట్స్ కనెక్షన్లు, బ్యాలెట్ యూనిట్లు, సెట్టింగ్ తనిఖీ చేసుకోవాలన్నారు. శిక్షణ అనంతరం శిక్షకులు వీటికి సంబంధించిన మ్యాన్యువల్స్‌పై సంపూర్ణ అవగాహన కలిగి సిద్దంగా ఉండాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ ప్రక్రియ, మాక్ పోలింగ్ ప్రక్రియపై అందించిన బుక్‌లెట్‌లోని ప్రతి అంశాన్ని క్షుణంగా చదివి విధి నిర్వహణలో ఎలాంటి అవరోధాలు లేకుండా పని చేయాలని అధికారులను అదేశించారు. కార్యక్రమంలో దుబ్బాక, గజ్వేల్, హుస్నాబాద్, సిద్దిపేట అర్వోలు గరిమా అగర్వాల్, బన్సీలాల్, రమేష్ బాబు, బెన్‌షాలం, తూప్రాన్ అర్డీఓ జమచంద్రరెడ్డి, ఎలక్షన్ సూపరింటెండెంట్ రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ బెటాలియన్ ఫ్లాగ్‌మార్చ్



హుస్నాబాద్ పట్టణంలో పోలీస్‌ల ఫ్లాగ్‌మార్చ్ దృశ్యం

**హుస్నాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త :** రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో ప్రజలు ఓటును నిర్భయంగా వేసేందుకు ఉపకరించేలా బుధవారం హుస్నాబాద్ పట్టణ పురవీధుల్లో పోలీస్ ఆధ్వర్యంలో స్పెషల్‌బెటాలియన్ పోలీసులు ఫ్లాగ్‌మార్చ్‌ను నర్వహించాయి. ఈ మార్చ్ పట్టణంలోని నాగరం రోడ్డునుండి ఏసిపి కార్యాలయం మీదుగా మున్సిపాలిటీ కార్యాలయం, మల్లెచెట్టుచౌరస్తా, అనభేరివిగ్రహంతో పాటు బస్‌డిపో రోడ్, వ్యవసాయమార్కెట్ కార్యాయలం గాంధీచౌక్ మీదుగా పురవీధుల్లో పోలీస్‌బలగాలు సంచరించాయి. ఈ మార్చ్‌కార్యక్రమంలో హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్, సిఐ ఎర్రల కిరణ్, హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్, అక్కన్నపేట ఎస్ఐ తాండ్ర వివేక్, కోహెడ ఎస్ఐ తిరుపతి పోలీస్ బలగాలతో పాలు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి జిల్లాలో కట్టుదిట్టంగా అమలు

-మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

**మెదక్ అర్బన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన జిల్లా చెక్ పోస్టుల్లో జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని తెలిపారు. బుధవారం మెదక్ జిల్లా నూతన పోలీసు ప్రధాన కార్యాలయంలో మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ఎన్నికల కోడ్ అమలైనప్పటి నుండి ఇప్పటి వరకు మద్యం 1821.345 లీటర్లు వాటి విలువ రూ. 9,55,794, ఆధారాలు లేని డబ్బు మొత్తం కలిపి 1,69,37,558 రూపాయలు స్వాధీనం చేసుకున్నామని వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని, ఆధారాలు లేని నగదు, మద్యంపై, ఉచిత పంపిణీలపై ప్రత్యే నిఘా ఉంటుందని, కోడ్ అమల్లోకి వచ్చినందున ప్రజలు రూ. 50 వేల నగదుకంటే ఎక్కువ మొత్తంలో తీసుకెళ్లే వారు, పెద్దమొత్తంలో బంగారం, ఇతర వస్తువులు తీసుకెళ్లే వారు సరైన ఆధారాలు చూపాలని తెలిపారు. లేనియెడల నగదు, ఇతర వస్తువులు, బంగారు ఆభరణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పక్షపాతంగా నిర్వహించడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందని తెలిపారు.

## ఒకసారి అవకాశం కల్పించండి..అభివృద్ధి చేస్తా

విఆర్‌పి ఎమ్మెల్యే అభ్యర్థి నవోదయ సిద్దు

**జహీరాబాద్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల్లో జహీరాబాద్ ప్రాంత ప్రజలు ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే జహీరాబాద్ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని వీఆర్పి ఎమ్మెల్యే అభ్యర్థి నవోద్య సిద్దు అన్నారు. బుధవారం విఆర్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలను, విద్యార్థులను చైతన్య పర్చడానికి ఎమ్మెల్యేగా జహీరాబాద్ ప్రాంతం నుంచి ఎన్నికల రంగంలోకి వచ్చానని అన్నారు. నిరుద్యోగులు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ప్రతి ఇంటింటికి ఉద్యోగాలు వస్తాయని ఎంతో మంది విద్యార్థులు, నిరుద్యోగాలు ఎదురుచూసి విసిగి పోయారని చివరకు ప్రాణత్యాగాలే మిగలాయని ఎద్దేవాచేశారు. విద్యార్థులు ఎన్నో ఉన్నత చదువులు చదివిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగాలు మారుతున్నారని, విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ పార్టీ రాజకీయాల్లో పోటీ చేస్తుందని అన్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేగా గెలవగానే విద్యార్థులకు రైతులకు అన్నివిధాల అభివృద్ధి చేస్తామని ఆయన భరోస ఇచ్చారు. రాజకీయల్లో బందు ప్రితి పెరిగిపోతుందని వీటన్నింటిని సమూలంగా మార్చివేసి ప్రజల విద్యార్థుల భాగస్వామ్యంతో పాలన అందిస్తామని తెలిపారు. నేను ఉన్నత చదువులు చదివి ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే రాజకీయాల్లోనవచ్చానని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి సంఘం నాయకునిగాతెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పని చేశానని అన్నారు. జహీరాబాద్ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తనకు ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన ప్రజలకు కోరారు. ఈ సమావేశంలో వీఆర్‌పి నాయకులు దిలీప్, విజయ్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి నవోదయ సిద్దు

# నర్సాపూర్ బిఆర్ఎస్‌లో గందరగోళం

-సునీతాలక్ష్మారెడ్డికే బిఆర్ఎస్ బీఫాం
-ద్వితీయశ్రేణి నేతలు,కార్యకర్తలు సహకరించేనా?



**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**
నర్సాపూర్ బిఆర్ఎస్ టికెట్ కేటాయింపుపై గత కొంతకాలంగా నెలకొన్న గందరగోళానికి తెరపడింది. సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కేసీఆర్ ఆశీస్సులతో తిరిగి తనకే టికెట్ లభిస్తుందని ఆశించినప్పటికీ, టికెట్ హామీతోనే బీఆర్ఎస్‌లో చేరిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి తనకే టికెట్ లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించిన ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ నర్సాపూర్ నియోజకవర్గాన్ని పెండింగ్‌లో పెట్టిన విషయం తెలిసిందే. అప్పటినుంచి నర్సాపూర్ బిఆర్ఎస్‌లో నివురుగప్పిన నిప్పులా ఉన్న రెండు వర్గాల నేతలు తమ నాయకునికే టికెట్ లభిస్తుందంటూ వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సైతం బహిరంగంగానే టికెట్ తనకే ఇవ్వాలంటూ అధిష్టానాన్ని కోరారు. అయితే సునీతాలక్ష్మారెడ్డి, మదన్‌రెడ్డి మధ్య నలుగుతున్న టికెట్ పంచాయితీకి బుధవారం చెక్‌పడింది. ముఖ్యమంత్రి కేసీఆర్ సునీతాలక్ష్మారెడ్డికి బిఆర్ఎస్ బీఫాంను అందజేశారు. బీఫాంను సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సమక్షంలోనే అందజేశారు. దీంతో ఇరువర్గాల మధ్య రాజీ కుదిరిందని, రానున్న లోక్‌సభ ఎన్నికల్లో మదన్‌రెడ్డికి ఎంపీ టికెట్ హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇదంతా ఒక ఎత్తు అయితే, మదన్‌రెడ్డి వర్గం నేతలు, బిఆర్ఎస్ ద్వితీయ శ్రేణి నాయకులు సునీతాలక్ష్మారెడ్డికి ఎంత వరకు సహకరిస్తారనేది ప్రశ్నార్థకంగానే మిగిలింది. కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటి నుంచి సునీతాలక్ష్మారెడ్డి కొందరి నాయకురాలు మాత్రమే అని, అందరికీ అందుబాటులో ఉండరని ఆరోపణలు ఉన్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి వర్గాలు లేకుండా అందరినీ కలుపుకుపోయి పనిచేసేవాడని, సునీతాలక్ష్మారెడ్డితో ఇది ఎంతవరకు సాధ్యమవుతుందో అన్న అనుమానం నేతల్లో ఉంది. ఇప్పటికి చాలాసార్లు ద్వితీయ శ్రేణి నేతలు, కార్యకర్తలు అధిష్టానం మదన్‌రెడ్డికి టికెట్ కేటాయించకపోతే పార్టీకి సహకరించేది లేదని బహిరంగంగానే ప్రకటించారు. ఈ నేపథ్యంలో సునీతాలక్ష్మారెడ్డికి టికెట్ కేటాయించడంతో మదన్‌రెడ్డి అధిష్టానానికి ఎదురు వెళ్లకపోయినా కార్యకర్తలు మాత్రం సునీతాలక్ష్మారెడ్డి విజయానికి ఎంతవరకు కృషి చేస్తారనేది వేచి చూడాల్సిందే.

**నర్సాపూర్ బిఆర్ఎస్‌లో గందరగోళం...**
నర్సాపూర్ నియోజకవర్గ టికెట్‌ను సునీతాలక్ష్మారెడ్డికి కేటాయించడంతో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల్లోనూ గందరగోళం నెలకొంది. కొంత కాలంగా మదన్‌రెడ్డిని నమ్ముకొని పనిచేస్తున్న నేతలంతా తమ భవిష్యత్తు ఏంటని ఆందోళన చెందుతున్నారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి సునీతాలక్ష్మారెడ్డికి సహకరించాలా, లేదా భవిష్యత్తు కోసం పార్టీ మారాలా అన్న యోచనలో కొంతమంది నేతలు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే పార్టీ నిర్ణయానికి కట్టుబడి పనిచేసి సునీతాలక్ష్మారెడ్డిని గెలిపించినా ఆమె వేర్పాటువాద రాజకీయాలతో తమ భవిష్యత్తు కుంటుపడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ నేతల్లో నెలకొన్న గందరగోళానికి సునీతాలక్ష్మారెడ్డి స్పష్టమైన హామీ ఇస్తుందా, లేక నేతలు పార్టీలు మారుతారా అనేది వేచి చూడాల్సి ఉంది.



మాట్లాడుతున్న గాడిపల్లి భాస్కర్, జశ్వంత్‌రెడ్డి

## బిఆర్ఎస్‌లో సీనియర్‌లకు గుర్తింపు లేదు

-కెసిఆర్‌కు పోటీగా నిలబడిన వ్యక్తికి నామినేటెడ్ పదవి
-బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు సీనియర్ నేతల రాజీనామా
-నేడు ఈటెల సమక్షంలో బిజెపిలోకి

**గజ్వేల్, అక్టోబర్ 25(ప్రభాతవార్త):** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి పనిచేస్తున్న మాకు పార్టీలో సరైన విలువ లేదని గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్‌తో పాటు వర్గల్ మండల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంరెడ్డి, ములుగు మాజీ జెడ్‌పిటిసి సింగం సత్తయ్యతో పాటు పలువురు బిఆర్ఎస్ అసంతృప్తి నాయకులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరేందుకు సిద్దమయ్యారు. వారితో పాటు టిపిసిసి డెలిగేట్ సభ్యుడు మాదాడి జశ్వంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి నేడు ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరనున్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అసంతృప్తి నాయకులు బిజెపిలో చేరడంతో బిజెపి పార్టీ బలపడనుంది. బుధవారం గజ్వేల్‌లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గాడిపల్లి భాస్కర్ మాట్లాడుతూ తాను మున్సిపల్ చైర్మన్‌గా ఉన్నప్పుడు మున్సిపాలిటీని అభివృద్ధి చేశానని, ప్రస్తుతం రోడ్డు విస్తరణలో స్థలం పోయిన వారికి డబుల్ బెడ్‌రూం లేదా స్థలం ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. పట్టణంలో ఎందరికో డబుల్ బెడ్‌రూం ఇళ్ళు ఇవ్వాల్సి ఉన్నా ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ప్రజల సమస్యలు చెప్పేందుకు ఎన్ని విధాలుగా ప్రయత్నించినా బిఆర్ఎస్ పార్టీ పెద్ద నాయకులు సమయం కేటాయించలేదన్నారు. గత ఎన్నికల్లో కెసిఆర్‌పై పోటీచేసిన వ్యక్తిపై భారీమెజార్టీతో గెలిపిస్తే ఆ వ్యక్తికి ప్రథమ స్థానం కల్పించారని, బిఆర్ఎస్‌లో పనిచేసిన వారిని చిన్నచూపు చూశారన్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మెజార్టీ రాలేదని, స్వతంత్ర అభ్యర్థులతో మున్సిపల్ చైర్మన్‌ను ఎన్నుకున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీపై విసుగు చెంది బిజెపిలో చేరుతున్నట్లు స్పష్టం చేశారు. సిఎం కెసిఆర్‌పై ఈటెల రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించితీరుతామని శపథం చేశారు.

# నిజాయితీకి, అవినీతికి మధ్య యుద్ధం

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి



మాట్లాడుతున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

**చేర్యాల, అక్టోబర్ 25, ప్రభాతవార్త**
బిఆర్ఎస్ పార్టీ అంటేనే అవినీతి పార్టీ అని తెలంగాణ ఉద్యమ ద్రోహులంతా బిఆర్ఎస్‌లోనే ఉన్నారని ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి మళ్లీ అధికారంలోకి కేసీఆర్ రావాలని చూస్తున్నాడని ప్రజలు నమ్మొద్దని కాంగ్రెస్ పార్టీ జనగామ అధ్య క్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రేణుక గార్డెన్‌లో చేర్యాల, కొమురవెల్లి మండలాల కార్యకర్తల, నాయకులతో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పుకున్నారు. అనంతరం ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ దళితులకు మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, డబల్‌బెడ్‌రూం ఇండ్లు ఎక్కడని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో దళితులకు ఉచితంగా భూములు ఇస్తే బిఆర్ఎస్ ప్రభుత్వం ఆభూములను కబ్జా చేసిందని ఆయన ఆరోపించారు. స్థానికులు ఎమ్మెల్యేలుగా కొనసాగినప్పుడు ఎక్కడా కబ్జా చేయలేదని స్థానికేతరులు వచ్చినప్పటి నుంచే కబ్జాలు మొదలయ్యాయన్నారు. కోడిని తినేవాడు పోయి ఏనుగులు మింగేవాడొచ్చాడని, అబ్బో కబ్జా కోరు వస్తున్నాడని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. స్థానికుడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని చూస్తాడు స్థానికేతరుడు కబ్జాలు చేయాలని చూస్తాడని అందుకు ముత్తిరెడ్డె నిదర్శన మన్నారు. చేర్యాల పెద్దచెరువు మత్తడి స్థలాన్ని ముత్తిరెడ్డి కబ్జాచేశాడని స్వయంగా కూతురే వచ్చి చెప్పి మత్తడి స్థలం చుట్టూ ఉన్నా ప్రహరి గోడను కూల్చిన విషయం ఇక్కడి ప్రజలందరికి తెలుసన్నారు.

**ఓటర్లను సంతలో పశువులను కొన్నట్లు కొంటాడట....**
పల్లా రాజేశ్వర్‌రెడ్డి కేసీఆర్ వెంటే ఉండి రోజుకు 150కోట్లు సంపాదిస్తాడటా, నియోజకవర్గానికి 150 కోట్లు పట్టుకొస్తున్నాడని ఓటర్లను సంతలో పశువులను కొన్నట్లు కొనడానికి డబ్బు తెస్తున్నాడటని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు చర్చించుకుంటున్నారని ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ప్రజలు స్థానికేతరుడైన పల్లారాజేశ్వర్‌రెడ్డికి ఓటుఅనే ఆయుధంతో బుద్ధి చెప్పాలన్నారు. డబ్బు ఇస్తే తీసుకోండి కాని కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించుకుని తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి గిఫ్ట్ ఇవ్వాలన్నారు.

**దమ్ముంటే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి ఎమ్మెల్యేగా పోటీచేయ్....**
స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా పదవిని అనుభవిస్తూ, ఎక్కడ అభివృద్ధి చేయకా నేడు జనగామకు ఏం చేయడానికి వస్తున్నావని పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ధ్వజమెత్తారు. దమ్ముంటే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి ఎమ్మెల్యేగా పోటి చేయ్ లేదంటే ఎమ్మెల్యేగా పోటి చేయడం మానుకో అని పల్లాకు కొమ్మూరి సవాల్ విసిరారు. ఎక్కడ చూసిన కబ్జాలే తప్పా అభివృద్ధి లేదని, కబ్జాలు చేయడం బీఆర్ఎస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్యని ఆరోపించారు. నిజాయితికి, అవినీతికి మధ్య యుద్ధం జరుగబోతోందని ప్రజలు ఓటు అనే ఆయుధంతో నిజాయితికి పట్టం కట్టాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసి గిరికొండల్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము నర్సింగరావు, ఉడుముల భాస్కర్‌రెడ్డి, మంచాల చిరంజీవులు, కొమ్ము రవి, తుమ్మలపల్లి సంజీవులు, ముస్త్యాల యాదగిరి, అంబాల నాగులు, కౌన్సిలర్ చెవిటి లింగం, కాటం మల్లేశం, రాగుల శ్రీనివాస్‌రెడ్డి, వెలగల దుర్గయ్య, దాసరి శ్రీకాంత్, నీలం సన్నీ, పిల్లి విజయ్, కౌన్సిలర్ సురేష్, మేడికుంట శ్రీనివాస్, ఆరేళ్ళ సాగర్‌గౌడ్, బుడిగె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మాభిమానం లేనిచోట కొనసాగలేం : ఎంపిపి

**పాపన్నపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** మండలంలో బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. కొన్ని నెలలుగా బిఆర్ఎస్ పార్టికి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి దూరంగా ఉంటున్న ఎంపీపీ చందనారెడ్డి, పార్టీ మాజీ మండల అధ్యక్షులు ప్రశాంత్‌రెడ్డి, అర్కెల ఎంపీటీసీ మౌనిక రాజు, బాచారం ఎంపీటీసీ నాగమని, కొత్తపల్లి సహకార సంఘం చైర్మన్ త్యార్ల రమేష్ గుప్తా, డైరెక్టర్లు సుధాకర్, మహిపాల్, మల్లంపేట సర్పంచి బాపురెడ్డితో పాటు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు వార్డు సభ్యులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామ చేస్తున్నట్లు ప్రకటించారు. బుధవారం పాపన్నపేటలోని మంజీరా గార్డెన్‌లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ చందనా ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కార్యకర్తలను పట్టించుకోకపోవడం వల్లే ఆత్మాభిమానం చంపుకొని పని చేయడం తమ వల్ల కాలేదన్నారు. దీంతో పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. పార్టీకి ఆహర్నిసలు కృషిచేసిన గుర్తింపులేదని, సిద్దిపేట అభివృద్ధిపై ఉన్న ప్రేమ మెదక్‌పై చూపించడంలో ఎమ్మెల్యే పూర్తిగా విఫలమైందన్నారు. మెదక్ నుండి కార్యాలయాలు తరలిస్తున్న ఎమ్మెల్యే నోరు విప్పి మాట్లాడదన్నారు. పెళ్లయిన నాలుగు నెలలకే తెలంగాణ ఉద్యమంలో పాల్గోని జైలుకు వెళ్ళాలని తనకు తగిన గుర్తింపు లభించలేదని ఏడుపాయల మాజీడైరెక్టర్ శ్రీధర్ వాపోయారు.
బిఆర్ఎస్ పార్టీని వీడిన వారిలో మాజీ సర్పంచి మోహన్, మాజీ ఎంపీటీసీ నర్సింలు, మాజీ మండల కో–ఆప్షన్ సభ్యులు ఉస్మాన్ సాబ్, మాజీ ఎంపీటీసీ లక్ష్మీనారాయణ, పాపన్నపేట సహకార సంఘం డైరెక్టర్ షాహిద్ పాషా, మైనార్టీ మండల అధ్యక్షులు బాబర్ పటేల్, ఏడుపాయల మాజీ డైరెక్టర్ శ్రీధర్, మల్లంపేట సర్పంచి బాపురెడ్డి, గౌడ సంఘం మండల మాజీ అధ్యక్షులు నరేందర్‌గౌడ్, రైతుకమిటీ సభ్యులు సంగమేశ్వర, మిన్‌పూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పట్నం రాములు, బలరాం నాయక్, జనార్ధన్‌రెడ్డి, బాలయ్య, మాసీ సర్పంచి మిన్‌పూర్ సఫియా బేగం, బాచారమ్ ఎంపీటీసీ నాగమ్మ, కొత్తపల్లి సహకార సంఘం డైరెక్టర్లు సుధాకర్, మహిపాల్ మల్లంపేట ఉప సర్పంచి ఎల్లప్ప, నాయకులు నారాగౌడ్, చెన్నాగౌడ్, రమేష్‌గౌడ్, లచ్చిరెడ్డి, వివిధ గ్రామాల కార్యకర్తలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి



విజేతలకు బహుమతులను అందజేస్తున్న ఆవుల రాజిరెడ్డి

**కొల్చారం, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** యువత క్రీడల్లో రాణించి భవిష్యత్తులో ఉన్నతస్థాయికి చేరుకోవాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు నాగులగారి మల్లేశంగౌడ్ అన్నారు. బుధవారం కొల్చారం మండలం ఏటిగడ్డ మాందాపూర్ గ్రామంలో నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్‌పోటీల్లో గెలుపొందిన విజేతలతకు బహుమతులను అందజేశారు. ఏటిగడ్డ మాందాపూర్‌లో విజయదశమి పురస్కరించుకొని వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలతకు ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేయడానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్‌లు మాటనఆలడుతూ యువత క్రీడల్లో రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ ప్రవీణ్‌రెడ్డి, వై. మందాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు అంజాగౌడ్, జనార్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మహేశ్వర్‌రెడ్డి, గోవర్ధన్, రియాజ్ అలీ, బద్య నాయక్, ఆగగౌడ్, బండి మల్లేశం, అక్రం, అంజాగౌడ్, రామకృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మత్యంగారి గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్‌రెడ్డి, నర్సాపూర్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రియాజ్ అలీ, మాందాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు అంజాగౌడ్, సంగాయిపేట మాజీ సర్పంచి బద్య నాయక్, బీసీ సెల్ మండల నాయకులు ఆగగౌడ్, రవీందర్‌గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షులఉ మండి మల్లేశం, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు సయ్యద్ అక్రం, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ జనార్ధన్‌రెడ్డి, రంగంపేట పీఏసీఎస్ డైరెక్టర్ ప్రవీణ్‌రెడ్డి, నాయకులు మన్నె కిష్టయ్య, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# 'గొర్రెల పంపిణీ'కి తూట్లు పొడుస్తున్న లబ్ధిదారులు

పంపిణీ చేసిన మరునాడే ఇతరులకు అమ్మకాలు... పట్టింపు లేని అధికారులు... పక్కదారి పడుతున్న గొర్రెల యూనిట్లు



గొర్రెల దృశ్యం

**బెజ్జంకి, అక్టోబర్ 25, ప్రభాతవార్త :**
కుల వృత్తులను బలోపేతం చేస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మెరుగవుతుందన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన క్షేత్రస్థాయిలో ఆచరణలో మాత్రం దారి తప్పుతుంది. కులవృత్తులను నమ్ముకున్న వాళ్లకంటే దళారీ దందా నడుపుతున్నవాళ్లకే దీనివల్ల ఎక్కువ ప్రయోజనం జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశ పెట్టిన గొర్రెల పంపిణీ పథకానికి దళారీలు తూట్లు పొడుస్తున్నారు. మండలంలోని గుండారం గ్రామంలో ఇటీవల ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ స్థానిక ప్రజాప్రతినిధులతోకలిసి 14 మంది లబ్దిదారులకు 294 గొర్రెలను పంపిణీ చేయగా పట్టుమని పదిరోజులు గడవకముందే 14 యూనిట్లలో సగానికి పైగా మాయమయ్యాయి. లబ్దిదారుల్లో కొంతమందికి గొర్రెలను పెంచుకోవడానికి ఆసక్తి చూపకపోవడంతో అవి చేతులు మారుతున్నాయని వాదనలు వినిపిస్తున్నాయి. అధికారులు సైతం పట్టించుకోవడం లేదన్న అరోపణలు వినిపిస్తున్నాయి. గొల్లకుర్మలు అర్థికంగా ఎదగాలనే ఉద్దేశ్యంతో సిఎం కెసిఅర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ప్రతి గ్రామంలో సంఘాలు ఏర్పాటు చేసి విడతల వారీగా ఒక్కో లబ్దిదారునికి 21 గొర్రెల చొప్పున అందజేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన గొర్రెలను పెంచుకుంటూ జీవనోపాధి పొందుతారని సర్కారు అశించింది కానీ దీనికి విరుద్దంగా దళారులతో కలిసి వచ్చిన గొర్లను వెంటనే అమ్మకానికి బ్యారం పెడుతున్నారు.
ఒక్కొక్క యూనిట్‌పై రూ. 90 వేల నుంచి లక్ష పదివేల వరకు చెల్లించి అమ్మకాలు జరుపుతున్నట్లు తెలుస్తుంది. పంపిణీ చేసిన గొర్రెల పెంపకం సజావుగా జరుగుతుందా లేదా అని పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు జాడేలేదని చెప్పక తప ్పదు అమ్మినా..కొన్నా కేసులు నమోదు చేస్తామని అధికారులు పైకి హెచ్చరిస్తున్న క్షేత్ర స్థాయిలో పర్యటించి పట్టించుకున్న దాఖాలాలు లేవు. మండల పరిధిలోని తిమ్మాయిపల్లి తదితర గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొందని చెప్పవచ్చు.

**ఏర్పాటు కానీ పర్యవేక్షణ కమిటీలు**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొర్రెల పథకం నీరుగారిపోతుంది. గొర్రెల పర్యవేక్షణకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తామని చెప్పినప్పటికీ అది అమలుకు నోచుకోవడంలేదు. ఎంపిడిఓ, తహసీల్దార్, పశువైద్యాకారితో కలిసి పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేయాల్సి ఉంది. అవి ఏర్పడేలోపు గొర్రెలన్ని మాయమయ్యేలా ఉన్నాయని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గొర్రెల యూనిట్లు పక్కదారి పట్టకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

## పల్లాకు అమ్మవారి పసుపు, కుంకుమ అందజేత

**చేర్యాల, అక్టోబర్ 25, ప్రభాతవార్త :**
చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలోని భవాని రుద్రేశ్వర స్వామి ఆలయంలో శ్రీ భవాని శరన్నవరోత్సవాల్లో భాగంగా అమ్మవారికి తొమ్మిది రోజులు పూజలు నిర్వహించిన సందర్భంగా అమ్మవారి పసుపు, కుంకుమను బిఆర్ఎస్‌రాష్ట్ర నాయకులు ఉళ్ళేంగల ఏకానందం బుధవారం జనగామలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కలిసి అందించారు. ఏకానందంతో పాటు చేర్యాల ఏఎంసి డైరెక్టర్ తాటికొండ సదానందం, గ్రామశాఖ అధ్యక్షుడు పాలబాలరాజు, గ్రామ రైతు కోఆర్డినేటర్ పుప్పాల మహేందర్, మాజీ ఎంపిటీసీ తాటికొండ వేణుగోపాల్, గ్రామ యూత్ అధ్యక్షుడు శనిగరం రమేష్, వార్డు మెంబర్ రణం ప్రశాంత్, సీనియర్ నాయకులు కలువాల రాజిరెడ్డి, గోనపల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



పల్లారాజేశ్వర్‌రెడ్డికి అమ్మవారిపసుపు,కుంకుమను అందిస్తున్న ఏకానందం

## యాదాద్రి నరసింహాస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే మాధవరం



కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 25, ప్రభాతవార్త : కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు బుధవారం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహా స్వామివారిని దర్శించుకున్నారు. కూకట్‌పల్లి నియోజవకర్గంలో నేటి నుండి రెండో విడత ప్రచార కార్యక్రమంలో భాగంగా మాధవరం కృష్ణారావు కూకట్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో పాటు కూకట్‌పల్లికి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ నాయకులతో కలిసి దర్శించుకున్నారు.

## గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను కలిసిన కూన

జీడిమెట్ల, అక్టోబర్ 25, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ బుధవారం గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌ని సస్పెన్షన్ ఎత్తివేసిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సమకాలీన రాజకీయ అంశాలతో పాటు, అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించాల్సి న వ్యూహాలపై ఇరువురు దాదాపు అరగంట పాటు చర్చించారు. ఈ భేటిలో పలువురు బిజెపి నాయకులు, హిందూ ధార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## డబ్బుకు అమ్ముడు పోయామనడం బాధాకరం

**మల్కాజిగిరి బిఆర్‌ఎస్ కార్పొరేటర్లు**



మీడియా సమావేశంలో కార్పొరేటర్లు

అల్వాల్, అక్టోబరు 25 ప్రభాతవార్త: డబ్బుకు అమ్ముడు పోయామని ఎమ్మెల్యే ఆరోపించడం బాధాకరమని మల్కాజిగిరి కార్పొరేటర్‌లు పేర్కొన్నారు. బుధవారం అల్వాల్‌లో కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనీల్ కిషోర్, మీనా ఉపేందర్ రెడ్డి, సునిత రాము యాదవ్‌లు మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తన స్వార్థం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరారని వారు విమర్శించారు. కొడుకు టిక్కెట్ కోసం తల్లి లాంటి టిఆర్‌ఎస్ పార్టీకి ద్రోహం చేశారని పేర్కొన్నారు. కార్పొరేటర్లుగా టిఆర్‌ఎస్ గుర్తుపై గెలిచామనేది విమర్శలు చేసిన వారు గుర్తుంచుకోవాలని సూచించారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని బిఆర్‌ఎస్‌లో కొనసాగడానికి నిర్ణయించుకున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ నేతలు చింతల శ్రీనివాస్ రెడ్డి, ఢిల్లీ పరమేష్, శ్రీనివాస్ గౌడ్, మల్లేష్ గౌడ్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులను అభినందించిన కాటూరి



ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త : విజయ దశమి సందర్భంగా జూబ్లీహిల్స్ డివిజన్ ఫిల్మ్‌నగర్‌లోని పారిశుద్ధ్య కార్మికులను జూబ్లీహిల్స్ డివిజన్ కా ంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కాటూరి రమేష్ సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌ను పరిశుభ్రం గా ఉంచడంలో వారు చేస్తున్న సేవా ఎనలేనిదని కొని యాడారు. ఈ సందర్భంగా పండుగ కానుకగా మహిళలకు కానుకలు అందజేశారు. అనంతరం కాటూరి రమేష్ సూపర్వైజర్ మహేందర్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్యామ్ నాయుడు, అశోక్‌కుమార్, భవాని రమేష్, డి.రాజు, బి.నాగరాజు, జి.ఆంజనేయులు, మంగమ్మ, కురుమయ్య పాల్గొన్నారు.

## 'కళాదర్బార్ ప్రతిభా పురస్కారాలు' ప్రదానం

చిక్కడపల్లి, అక్టోబరు 25 ప్రభాతవార్త: ప్రముఖ సాంస్కృతిక సంస్థ కళాదర్బార్ ఆధ్వర్యంలో 'కళాదర్బార్ ప్రతిభా పురస్కారాలు' ప్రదానోత్సవ కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వాహక సంస్థ అధినేత పొత్తూరి రంగారావు ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా తెలంగాణ జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్, మాజీ కేంద్రమంత్రి డాక్టర్ ఎస్.వేణుగోపాలచారి హాజరై పురస్కారాలను అందించి గౌరవించారు. సుప్రసిద్ధ సుచిరిండియ సీఈవో డాక్టర్ వై.కిరణ్, ఐపీఎస్ అధికారి గిరిధర్, వాసవీ గ్రూప్ అధినేత కొమ్మాలపాటి శ్రీధర్, కంటమనేని శివ, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ తదితరులు పాల్గొన్నారు. సంగీత సేవారత్న పురస్కారాలను డి.మోహనకృష్ణ, కె.రామాచారి, ఆర్.విశ్వనాథ్, సురేఖామూర్తి, శశికళాస్వామి, పద్మశ్రీలకు అందించగా సంగీత గానరత్న పురస్కారాలను ఆమని, కె.ప్రవీణ్ కుమార్, శీలం రమణ, సిహెచ్.సురేశ్, శారదాసాయి, మాధవిలకు అందుకోగా, స్వరరత్న పురస్కారాలను శ్రీదేవి, మహ్మద్ ఖాజా, శైలజ, మురళీకృష్ణ, జ్యోతిర్మయి, ఇందునైనలకు అందించి గౌరవించారు. వ్యాఖ్యాతగా పిఎంకె.గాంధీ వ్యవహరించారు.

## బిజెపి పార్టీకి కుత్బుల్లాపూర్‌లో ఆదరణలేదు

**ఎమ్మెల్యే కెపి వివేకానంద**



పార్టీలోకి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే వివేకానంద

జీడిమెట్ల, అక్టోబర్ 25, ప్రభాతవార్త : బిజెపి వంటి మతతత్వ పార్టీలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో భవిష్యత్తులేదని ఎమ్మెల్యే కెపి వివేకానంద పేర్కొన్నారు. బుధవారం సూరారం డివిజన్‌కు చెందిన బిజెపి కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎంఎస్ వాసు, బిజెపి 130 డివిజన్ ప్రెసిడెంట్ గుబ్బల లక్ష్మీనారాయణ, బిజెపి 130 డివిజన్ వైస్ ప్రెసిడెంట్ ఆడబళ్ళ వెంకటరత్నం, బిజెపి ముస్లిం మైనార్టీ డివిజన్ ప్రెసిడెంట్ ఎం.డి అజీజ్, అసెంబ్లీ సోషల్ మీడియా కో కన్వీనర్ ఎస్‌కె ఆనోక్, బీజెపి క్రిస్టియన్ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ దారేళ్ళ రవి, బీజెపి 130 డివిజన్ బూత్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, ఆదర్శ్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు నర్సింహాచారిలను ఎమ్మెల్యే కెపి వివేకానంద బిఆర్‌ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతీ ఒక్కరి భాగస్వామ్యం అవసరమన్నారు. అభివృద్ధిలో పాలుపంచుకునే ప్రతి ఒక్కరికి బిఆర్‌ఎస్ పార్టీలోకి ఆహ్వానం ఉంటుందన్నారు.

## నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయడంలో పద్మారావుగౌడ్ విఫలం

**ఆదం సంతోష్‌కుమార్**



ప్రజలకు కరపత్రాలను అందజేస్తున్న అభ్యర్థి ఆదం సంతోష్‌కుమార్, సంఘ్ ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్య

మెట్టుగూడ, అక్టోబర్ 25 ప్రభాతవార్త: నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయడంలో స్థానిక ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ విఫలమయ్యారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆదం సంతోష్‌కుమార్ ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మెట్టుగూడ డివిజన్ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో అభ్యర్థి ఆదం సంతోష్‌కుమార్, మాజీ కార్పొరేటర్ ఆదం ఉమాదేవితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రచారం నిర్వహించారు. ప్రజలకు ఆరు గ్యారంటీ పథకాలతో రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ ముందుకు సాగుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ ప్రచారాన్నికొనసాగించారు. వీరికి మద్దతుగా సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాఘవయ్య ప్రచారం చేసి ఆదం సంతోష్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా రాఘవయ్య మాట్లాడుతూ 35 సంవత్సరాలుగా ప్రజాసేవలో ఉంటు అందరికి అందరికి అందుబాటులో ఉండే ఆదం సంతోష్‌కు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆదం ఉమాదేవి, ఆదం శ్రుజన్‌కుమార్, షికల్ ఖాన్, వహిద్ ఉద్దీన్, అనిల్, జయరాజ్, వెన్ను నర్సింగ్ రావు, దౌలత్ ఖాన్ పాల్గొన్నారు.

## హెబ్రోన్ సంస్థ పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు

చిక్కడపల్లి, అక్టోబరు 25 ప్రభాతవార్త: క్రైస్తవులకు పవిత్రమైన హెబ్రోన్ సంస్థ పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ది సొసైటీ ఆఫ్ ట్రస్టీస్ ఆఫ్ ఇండిజినెస్ చర్చెస్ ఇన్ ఇండియా చైర్మన్ బ్రదర్ జోసెఫ్ కురియన్, సొసైటీ అధికార ప్రతినిధి, ప్రధాన కార్యదర్శి ఆర్.వీరాచారి హెచ్చరించారు. బుధవారం గోల్కొండ క్రాస్‌రోడ్స్‌లోని హెబ్రోన్ చర్చ్‌లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. దేశంలోని వేలాది క్రైస్తవ సంఘాలను నిర్వహిస్తున్న హెబ్రోన్ చర్చ్‌ను బ్రదర్ భక్తసింగ్ గోల్కొండ క్రాస్‌రోడ్స్‌లో ది సొసైటీ ఆఫ్ ట్రస్టీస్ ఆఫ్ ఇండిజినెస్ చర్చెస్ ఇన్ ఇండియా పేరుతో ఒక మంచి ఆశయంతో 1971వ సంవత్సరంలో ఏర్పాటు చేస్తే కొందరు ఈ సంస్థను, చిరునామాను కూడా తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం అక్రమంగా వాడుకుంటున్నారని, 'ది ఇండిజిస్ చర్చిస్ ఇన్ ఇండియాట్రస్ట్ అనేది ఈ చిరునామాలో పనిచేయడం లేదని స్పష్టం చేశారు. కెఎం.సాంసన్, బానోతు భీమా అలియాస్ బర్నబాస్, ట్రస్ట్ సభ్యులు కొందరు తమ ఆధార్ కార్డులతో సొసైటీ చిరునామాను అక్రమంగా వాడుకుంటూ, అక్రమంగా గ్యాస్ కనెక్షన్‌లు తీసుకుని చర్చిలో తాము నివాసముంటున్నట్లు తప్పుడు సమాచారమిస్తూ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ఇందులో సాంసన్ గోల్కొండ చౌరస్తా, ముషీరాబాద్‌లో ఉంటుండగా, బర్నబాస్ మాత్రం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల, విద్యానగర్‌లోని బృందావన్ కాలనీలోని సీయోను ప్రార్థనా మందిరంలో ఉంటున్నారన్నారు. ఇదే అంశంపై ముషీరాబాద్ పోస్టు ఆఫీసు, గ్యాస్ ఏజెన్సీ, పోలీసులు, తహశీల్దార్ అధికారులకు వివరించడం జరిగిందని, ఈ విషయంలో హెబ్రోన్ చర్చ్ సభ్యులు మోసపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## ఈజిప్ట్ ఆవిర్భావంలో తెలుగుజాతి వైభవం ఇమిడివుంది



ఈజిప్ట్ వైభవం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రాజగోపాల్ తదితరులు

రవీంద్రభారతి, అక్టోబరు 25 ప్రభాతవార్త : 4500 సంవత్సరాల తెలుగుజాతి వైభవం ఈజిప్ట్ ఆవిర్భావం లో ఇమిడి ఉందని ప్రముఖ రచయిత డా. ఎస్.వేణుగోపాల్ ఎంతగానో లోతుల్లోకి పరిశోధించి ఈజిప్ట్ ఆవిర్భావం గ్రంథం ద్వారా వెలుగులోకి తీసుకురావడం అభినందనీయమని ప్రముఖకవి, రాష్ట్ర భూగర్భ గనులశాఖ పూర్వ సంచాలకుడు డా. వి.డి.రాజగోపాల్ ప్రశంసించారు. వేల సంవత్సరాల ఘనచరిత్ర ఉన్న ఈజిప్టులో తెలుగురాష్ట్రాల మూలాలు కూడా ఉన్నాయని తన పరిశోధన ద్వారా కనుగొని పుస్తకరూపం తీసుకురావడం తరతరాల యువత, విద్యార్థులకు ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుందని అభిప్రాయపడుతూ వేణుగోపాల్‌ను అభినందించారు. అధ్యక్షోపన్యాసంలో మహ్మద్‌రఫీ వేణుగోపాల్ పరిశోధనాత్మక పుస్తకం లో పట్టిన నాలుగున్నరేళ్ల శ్రమ, 4500 సంవత్సరాల తెలుగుజాతి వైభవం కొట్టొచ్చినట్లు కనబడుతుందని శ్లాఘించారు. ఈజిప్టులో తెలుగుజాతి మూలాలు, తెలుగుభాష ఉందని రచయిత చాటిచెప్పారని వద్దేపల్లి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో సుధా ప్రచురణాలయం, కళపత్రిక సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో సీనియర్ పాత్రికేయుడు డా. మహ్మద్‌రఫీ సభాధ్యక్షతన ప్రముఖ రచయిత డా. ఎస్.వేణుగోపాల్ పరిశోధనాత్మక రచన ఈజిప్ట్ ఆవిర్భాం (4500 సంవత్సరాల తెలుగుజాతి సంస్కృతీ వైభవం) గ్రంథావిష్కరణ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. వి.డి.రాజగోపాల్ గౌరవ అతిథులు డా. వద్దేపల్లికృష్ణ, కె.జయప్రసాద్, ఎన్.కోటేశ్వరరావు, లంక లక్ష్మీనారాయణ, జి.వెంకటరెడ్డి, చేబ్రోలు శశిబాల, రచయిత డా. ఎస్.వేణుగోపాల్ తదితరులతో కలిసి ఈజిప్ట్ ఆవిర్భావం గ్రంథాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ సందర్భంగా పలువురు వర్ధమాన కవులచే తెలుగుజాతి వైభవం కవితాపఠనం ఆహుతుల అలరించి ఆలోచింపజేసింది.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్నికలు దగ్గర పడుతున్న సందర్భంగా ప్రత్యేక పోలీస్ బలగాలతో పోలీస్ ఫుట్‌మార్చ్, వాహనాల తనిఖీలు నిర్వహించిన సిఐ వెంకటేశ్వరరావు

## కేంద్ర పథకాలాన్ని అందాలంటే రాష్ట్రంలో బిజెపి జెండా రెపరెపలాడాలి

**ఖైరతాబాద్ బిజెపి అభ్యర్థి చింతల**



బిజెపిలో చేరిన కొత్త వెంకటేశ్వర రావుకు కండువా కప్పి స్వాగతం పలుకుతున్న చింతల రామచంద్రారెడ్డి

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం పథకాలన్నీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందాలంటే ఈ ఎన్నికల్లో బిజెపి జెండా రెపరెపలాడాలని ఖైరతాబాద్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. కేంద్రంలో లాగానే రాష్ట్రంలో కూడా బిజెపి డబుల్ ఇంజన్ ప్రభుత్వం వస్తే అభివృద్ధి పథంలో తెలంగాణ రాష్ట్రం దూసుకుపోతుందన్నారు. వాసవి క్లబ్ జూబ్లీహిల్స్ చైర్మన్ కొత్త వెంటకేశ్వరరావు బిజెపిలో చేరిన సందర్భంగా జూబ్లీహిల్స్ డివిజన్ కమలాపూరి కాలనీలో జరిగిన కార్యక్రమంలో చింతల రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ప్రజల ఆలోచన విధానానికి అనుకూలంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు ఉన్నాయన్నారు. వాసవి క్లబ్ జూబ్లీహిల్స్ చైర్మన్ కొత్త వెంటకేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచం మెచ్చిన నాయకుడు మోదీ విధానాలకు ఆకర్షితులై బిజెపిలో చేరినట్లు తెలిపారు. డివిజన్ అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కమలాపూరి కాలనీ ఆర్యవైశ్య ప్రముఖులు సినీ నిర్మాత సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి శ్రావణ్ కుమార్ యాదవ్, రమేష్ గుప్తా, వెంకటేష్, కె.రమేష్, బాలకృష్ణ, గోపాల గుప్తా, ఎం.కృష్ణ, శ్రీనివాస్, సీతారాం, సురేష్‌బాబు, భరత్, వెంకట్‌స్వామి, డి.శ్రీను, అరుణ్‌కుమార్, శంకర్, ఉదయ్‌కుమార్, గణేష్, యాదవ్, తిరుపతి, యాదవ్, శేఖర్, రామాజనేయులు, మల్లేష్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు లలిత, రమాదేవి, వీరవేణి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా అలయ్ బలయ్ అభినందనీయం

**కార్పొరేటర్ కొంతం దీపిక**



అలైయ్ బలైయ్ వేడుకల్లో పాల్గొన్న మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక

కంటోన్మెంట్, అక్టోబర్ 25 ప్రభాతవార్త: విజయదశమిని పురస్కరించుకొని హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆధ్వర్యంలో బుధవారం నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన అలయ్ బలయ్ వేడుకలకు మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక పాల్గొన్నారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులకు, కార్యకర్తలకు ఆమె దసరా శుభాకాంక్షలు తెలిపారు. హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ రాజకీయపార్టీలకు అతీతంగా ప్రతి ఏటా దసరా వేడుకల తరువాత ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు.

## ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి : జంపనప్రతాప్



బోయిన్‌పల్లిలో దేవీ శరన్నవరాత్రి ముగింపు వేడుకల్లో పూజలు చేస్తున్న జంపనప్రతాప్ తదితరులు

అడ్డగుట్ట, అక్టోబర్ 25 ప్రభాతవార్త: ప్రజలు ఎల్లప్పుడు ఆరోగ్యంగా సుఖసంతోషాలతో జీవించాలి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ దసరా శరన్నవరాత్రి ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని బోయిన్‌పల్లిలో ఏర్పాటు చేసిన వేడుకలు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దేశం,రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని అమ్మవారిని వేడుకున్నట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అజిత్ కళ్యాణ్, దుర్గయ్య, శ్రీకాంత్, నర్సింగ్ అజిత్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## బండారు దత్తాత్రేయను సన్మానించిన భజరంగ్‌సేనా



అఫ్జల్‌గంజ్, అక్టోబర్ 25 ప్రభాతవార్త: ఆలయ్, బలయ్ కార్యక్రమంలో భాగంగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను తెలంగాణ భజరంగ్‌సేనా అధ్వర్యంలోఘనంగా సన్మానించారు. బండారు దత్తాత్రేయ,బండారు విజయను తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్ లక్ష్మన్‌రావు గుప్తలు శాలువ కప్పి సన్మానించారు.ఈకార్యక్రమంలో బండారు హరి,కె.రాఘవకుమార్, నరేష్,సాయి, సంగీత,సురేష్,కె.విజయలక్ష్మి పాల్గొన్నారు.

## మంత్రి కెటిఆర్‌ను కలిసిన డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి



తార్నాక, అక్టోబర్ 25 ప్రభాతవార్త: మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌ను నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి కలిశారు. వివిధ సమస్యల గురించి చర్చించిన తరువాత ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ మేయర్‌తో పాటు బీఆర్‌ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి కూడా ఉన్నారు.

## కెఎం ప్రతాప్‌కు సన్మానం



పేట్ బషీరాబాద్ అక్టోబర్ 25, ప్రభాతవార్త : రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కెఎం ప్రతాప్‌ను బుధవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ 25, గాజుల రామారం సర్కిల్ 26 (ఎస్‌ఎఫ్‌ఎ) శానిటేషన్ సూపర్వైజర్లు, వివిధ కాలనీ, బస్తీ వాసులు మర్యాపూర్వకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రతాన్‌ను శాలువాతో సత్కరించి, మొక్కను బహూకరించారు.

## శంకర్‌మఠంలో నేత్రపర్వంగా అమ్మవారి రథోత్సవసేవ

చిక్కడపల్లి, అక్టోబరు 25 ప్రభాతవార్త: శ్రీశృంగేరి జగద్గురు మహాసంస్థానము ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న నల్లకుంటలోని శంకర్‌మఠ్‌లో అమ్మవారి శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా అమ్మవారికి కామధేను అలంకారోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు.

## నేత్రపర్వంగా అమ్మవారి నిమజ్జన ఉరేగింపు



అమ్మవారి ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

చిక్కడపల్లి అక్టోబరు 25 ప్రభాతవార్త: భక్తులు తిలకిస్తుండగా, వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య బుధవారం రాత్రి చిక్కడపల్లి శ్రీవారి ఆలయం వీధిలో నేతాజి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంటపం వద్ద అమ్మవారు నిమజ్జన ఊరేగింపు కార్యక్రమం జరిగింది. తొమ్మిది రోజుల పాటు ఆత్మబంధు, కల్యానందపీఠం పీఠాధ్యక్షులు బ్రహ్మశ్రీ ఆచార్య డాక్టర్ పులిగడ్డ హనుమంతరాయశర్మ వారి శిష్యబృందం నాగరాజుశర్మ, సాయి నాథశర్మ పర్యవేక్షణలో పూజలందుకున్న అమ్మవారికి విశేష పూజలు నిర్వహించిన అనంతరం నిమజ్జనోత్సవ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముందు దుర్గారూప స్థాపితకలశోద్వాసన అనంతరం ఈ కార్యక్రమం జరిగింది. నిర్వాహకులు, మాజీ కార్పొరేటర్ పలుస బాల్‌రాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కందూరి కృష్ణ, రాపర్తి రాజగోపాల్, చంద్రమోహన్‌గౌడ్, పెండ్యాల చందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంటపాన్ని భక్తులు పెద్దసంఖ్యలో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## టిఎన్‌జిఓ అధ్యక్షులుఎస్.ఎం.ముజీబ్‌హుస్సేకు సన్మానం



గన్‌ఫౌండ్రి, అక్టోబర్ 25ప్రభాతవార్త: విజయ దశమిని పురస్కరించుకుని తెలంగాణ నాన్ గజిటెడ్ హైదరాబాద్ జిల్లా ఉద్యోగుల ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సే నీ శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కార్య నిర్వాహక అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్,జాయింట్ కార్యదర్శి ఖాలేద్ అహ్మద్,సలహాదారులు వెంకట్‌రెడ్డి,విద్యాశాఖ టిఎన్‌జిఒ ప్రతినిధులు డేవిడ్,ఫిరోజ్ అహ్మద్,ముజాహిద్,కార్యవర్గసభ్యులు సుదర్శన్,జాకీర్,కృష్ణ,అనిల్,అజీజ్,జమీల్,పరమేష్, ఉస్మాన్,రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సృజనాత్మతకు కళలు దోహదం

**సినీనటి గీతా భాస్కర్**

హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త: చిన్నారుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు కళలు ఎంతగానో దోహదం చేస్తాయని ప్రముఖ విజువల్ ఆర్ట్ ఉపాధ్యాయురాలు సినీనటి గీతాభాస్కర్ పేర్కొన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిన్నారులకు డ్రాయింగ్ వల్ల కలిగే ప్రయోజనాలను ఆమె వివరించారు. పాఠశాలల్లో డ్రాయింగ్ తరగతులు మొక్కుబడిగా సాగటం విచారకరమన్నారు. విద్యార్థుల్లో ఆర్ట్‌ను ప్రోత్సహించేందుకు ఇండియా ఫైన్ ఆర్ట్ అండ్ మీడియా ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా ప్రత్యేక కోర్సును రూపొందించినట్లు తెలిపారు. ఆరునెలలపాటు సాగే ఈకోర్సుతో పిల్లలు తమ భావాలను గుర్తించి ఆయారంగాల్లో ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టించగలుగుతారన్నారు. ప్రతిపాఠశాలలో విద్యార్థులు డ్రాయింగ్ తరగతిని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటే అద్భుతాలు అద్భుతాలు సాధించవచ్చునని పేర్కొన్నారు.

## బిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల నుండి బిజెపిలోకి వలసలు

పేట్‌బషీరాబాద్, అక్టోబర్ 25, ప్రభాతవార్త : కెసిఆర్ ఏక్ నంబర్ దొంగ, ఎమ్మెల్యే వివేక్‌నంద దస్ నెంబర్ దొంగ అంటూ మాజీ ఎమ్మెల్యే, కుత్బుల్లాపూర్ బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ అధికార పార్టీ నాయకులపై మండిపడ్డారు. జీడిమెట్ల 132 డివిజన్ పరిధి, జీడిమెట్ల గ్రామంలో బిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల నుండి కళ్యాణ్ అతని మిత్ర బృందం సుమారు 200మందితో మంగళవారం రాత్రి బిజెపిలో చేరగా, వారికి కుత్బుల్లాపూర్ బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ కమలం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రధాని నరేంద్ర మోడీ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై, కుత్బుల్లాపూర్ కూన శ్రీశైలంగౌడ్‌తోనే సాధ్యమని భావించి బిజెపిలో చేరినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ 2014, 2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి కెపి వివేకానంద మళ్ళీ ప్రజలను మభ్యపెట్ట ఓట్లు దండుకోవడానికి వస్తున్నాడని, తని మాయ మాటలు నమ్మవద్దని అన్నారు. తొమ్మిదేళ్ల వివేకానంద పాలనలో ప్రజలకు చేసిందేమి లేదన్నారు. దొంగ హామీలతో కాలం గడుపుతున్న సిఎం కెసిఆర్‌కు, ఎమ్మెల్యే వివేకానందకు ప్రజలే గుణపాఠం చెప్తారన్నారు. కుత్బుల్లాపూర్‌లో బిఆర్‌ఎస్ పార్టీకి ఆదరణ లేదని, ఈ సారి బిజెపి గెలుపు ఖాయమని అన్నారు. పార్టీలో చేరిన వారిలో శ్రీకాంత్, సాయి, శ్రీనాథ్, శివ, అక్షయ్, టిల్లు, నాగరాజు, మహేష్, వినయ్‌కుమార్, మహేష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బలరాం, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జయశంకర్, శివాజీరాజు, రామిడి వెంకట్‌రెడ్డి, నాయకులు రాజు, అరవింద్, నరేష్, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బెల్టుషాపులపై దాడులు.. అక్రమ మద్యం స్వాధీనం

ఉప్పల్, అక్టోబరు 25 ప్రభాతవార్త : ఉప్పల్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బెల్టుషాపులపై దాడులు నిర్వహించి అక్రమంగా విక్రయిస్తున్న మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ సిఐ చంద్రశేఖర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. మల్కాజిగిరి డిపిఇఒ డి.అరుణ్‌కుమార్, సూపరిటెండెంట్ బి,ముకుందరెడ్డి ఆదేశాల మేరకు నాగోల్ కొత్తపేట సౌభాగ్యపురం కాలనీలో అనధికారికంగా మద్యం విక్రయిస్తుండగా దాడులు నిర్వహించినట్లు తెలిపారు. కాలనీలో నివసించే ఒ.దానమ్మ అనే మహిళను పట్టుకుని ఇంట్లో ఉన్న 117 లీటర్ల మద్యం, 109 బీర్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటి విలువ రూ.ఒక లక్ష 57వేలు ఉంటుందని తెలిపారు. స్థానికంగా ఉంటున్న మద్యం దుకాణాల నుంచి కొనుగోలు చేసి బెల్టుషాపు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు నిందితురాలిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఎక్సైజ్ సిఐ చంద్రశేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో అధికారులు అబ్దుల్ జబ్బార్, శ్రీనివాసులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేపై.. ఎమ్మెల్యే దాడి

- కుత్బుల్లాపూర్‌లో ఓ టీవీ లైవ్‌లో రసాభాసగా మారిన డిబేట్
- కూన శ్రీశైలంగౌడ్‌పై కుత్బుల్లాపూర్ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే వివేకానంద దాడి
- కుత్బుల్లాపూర్‌లో గెలుపు ఎవరిదీ.. ? డిబేట్ నిర్వహించిన టీవీ ఛానెల్
- 130 డివిజన్ సురారం రాంలీలా మైదానంలో రసాభాసగా మారిన డిబేట్

జీడిమెట్ల, అక్టోబర్ 25, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్‌లో ఒక టీవీ నిర్వహించిన గెలుపు ఎవరిదీ? అనే కార్యక్రమం రసాభాసగా మారింది. కూన శ్రీశైలం గౌడ్ ప్రజా సమస్యలపై అడిగిన ప్రశ్నలకు ఎమ్మెల్యే వివేకానంద సమాధానం చెప్పలేక ఆయనపై దాడి చేశాడు. ప్రజలు చూస్తుండగానే ఎమ్మెల్యే వివేకానంద కూన శ్రీశైలం గౌడ్ గొంతు పట్టుకుని, విచక్షణారహితంగా ప్రవర్తించారు. ఇరు పార్టీ కార్యకర్తలు సహనం కోల్పోయి ఒక్కసారిగా స్టేజీపైకి వచ్చి ఫర్నిచర్ ధ్వంసం చేశారు. బుధవారం ప్రజా సమస్యలపై ఓ టీవీ ఛానల్ బిఆర్‌ఎస్, బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులతో ఓపెన్ డిబేట్ కార్యక్రమాన్ని నిర్వహించగా ఈ మూడు పార్టీలకు చెందిన అభ్యర్థులు ఈ షోలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న చర్చలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జరిగిన భూ కబ్జాల విషయంలో బిఆర్‌ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్, బిజెపి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌లకు మాట మాట పెరిగింది. బిఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కుత్బుల్లాపూర్‌లో ప్రభుత్వ భూముల కబ్జాల పర్వం ఎక్కువైందని బిజెపి అభ్యర్థి ఆరోపించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వందల ఎకరాలు కబ్జాలు అయ్యాయని విమర్శించారు. ఒక్కసారిగా సహనం కోల్పోయిన బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే వివేకానంద శ్రీశైలంగౌడ్‌పై విచక్షణారహితంగా దాడి చేశాడు. దాడి అనంతరం గొంతు నులిమి గాయపరిచారు. ప్రోగ్రామ్ నిర్వహిస్తున్న టీవీ యాంకర్స్, పోలీసుల వారిస్తున్న వినకుండా దాడికి దిగడంతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బిఆర్‌ఎస్, బిజెపి వర్గాలకు చెందిన నేతలు ఒకరిపై ఒకరు కుర్చీలు విసురుకున్నారు. పోలీసులు కలుగ చేసుకుని ఇరువురు అభ్యర్థుల అనుచరులను చెదరగొట్టారు. డిబేట్‌లో రాజుకున్న ఈ గొడవ ఎంతవరకు దారి తీస్తుందో, ఏ పరిణామాలను కలిగిస్తుందో అనే ఆందోళనలో ఇరు పార్టీలకు చెందిన సామాన్య కార్యకర్తలు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి, అక్రమాలపై సిబిఐచే విచారణ జరిపించాలి

**సోషలిస్టు పార్టీ ఆఫ్ ఇండియా**

సైఫాబాద్, అక్టోబరు 25 ప్రభాతవార్త: కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి అక్రమాలపై తక్షణమే కేంద్ర ప్రభుత్వం సిబిఐచే విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఆనేక మంది సోషలిస్టు పార్టీ ఆఫ్ ఇండియా కార్యకర్తలు బుధవారం గన్‌పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భద్రమోని పురుషోత్తం మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లక్షల కోట్ల రూపాయల అవినీతి, అక్రమాలు జరిగిందని మేడిగడ్డ లక్ష్మి బ్యారేజ్ పిల్లర్స్ 19, 20, 21 కుంగిపోవడంతో ప్రాజెక్టు యొక్క అవినీతి బట్టబయిలైందని ఆరోపించారు. నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణాలను కేవలం అవినీతి ప్రయోజనం కోసమే చేపట్టి సిఎం కెసిఆర్ ప్రపంచంలోనే అత్యంత అవినీతి పరుడుగా మారారని విమర్శించారు.


బిఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన పలువురు నాయకులు

**బెజ్జంకి, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి**

బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పార్టీ పట్టణ అధ్యక్షుడు వంగల నరేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ముచ్చటగా మూడోసారి గెలుపొందాలని ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగిందన్నారు. అలాగే మండల పరిధిలోని గుగ్గిళ్ల గ్రామంలో సర్పంచ్ సీత లక్ష్మీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ బండి రమేష్, అలయ కమిటీ చైర్మన్ బండారి రాములుగౌడ్, బిఆర్ఎస్ నాయకులు బోనగిరి శ్రీనివాస్, కల్లూరి రమేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలు గమనిస్తున్నారు

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి విభీషణ్‌రెడ్డి**


మాట్లాడుతున్న విభీషణ్‌రెడ్డి

**తొగుట, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలు గమనిస్తున్నారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి విభీషణ్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంతో పాటు లింగాపూర్ బూత్ స్థాయిలో బూత్ అధ్యక్షులు, ప్రముఖులతో కలిసి బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉప ఎన్నికలో రఘునందన్‌రావు గెలిచిన తర్వాతే దుబ్బాక నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. నిరుద్యోగ యువత కోసం జాబ్ మేళా నిర్వహించి ఉపాధి కల్పించిన ఘతన రఘునందన్ రావుకే దక్కుతుందన్నారు. బిజెపి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చిక్కుడు చంద్రం, నంటా స్వామిరెడ్డి, నర్సింహారెడ్డి, బాలరాజు, మన్నే శ్రీనివాస్, అంజనేయులు, బాల్‌రెడ్డి, లింగం, హరీష్, రాజిరెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

## హెచ్‌సిఎ నూతన అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావుకు సన్మానం


హెచ్‌సిఎ నూతన అధ్యక్షులు జగన్‌మోహన్ రావును సత్కరిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** హైదారాబాద్ క్రికెట్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా బుధవారం బాధ్యతలు స్వీకరించిన ఎ.జగన్‌మోహన్‌రావును సిద్దిపేట జిల్లా కేంద్రానికి చెందిన మున్సిపల్ కౌన్సిలర్, జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి కలకుంట్ల మల్లికార్జున్ బుధవారం హైదారాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ జగన్‌మోహన్ రావు నేతృత్వంలో హైదారాబాద్ క్రికెట్ అసోసియేషన్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో జమ్మూఖాన్, ఇర్ఫాన్ ఉన్నారు.

## బిజెపిలో చేరిన అనంతరావుపల్లి నాయకులు


ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరుతున్న నాయకులు

**గజ్వేల్ టౌన్, అక్టోబర్ 25 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండల పరిధిలోని అనంతరావుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అఖిల భారత యాదవ మహాసభ నాయకులు బుధవారం ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరారు. బిజెపిలో చేరిన వారిలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, అఖిల భారత యాదవ మహాసభ మాజీ అధ్యక్షుడు దామనమైన మల్లేశం, అనంతరావుపల్లి గ్రామ ఉపసర్పంచ్ దామనమైన కేతమ్మ, బిఆర్ఎస్ మాజీ యూత్ అధ్యక్షుడు దామనమైన అంజియాదవ్, సీనియర్ నాయకులు దామనమైన నర్సింలు, 2వ వార్డు సభ్యుడు దామనమైన మహేందర్‌యాదవ్, బలవంత్‌రావు, నర్సింగరావు, కనకయ్య, గ్రామ యువకులు రాము, దావుగారి మహేష్, కనకరాజు, మహేష్, వేణు, నవీన్, ప్రశాంత్, అనిల్, ఉపేందర్, రమేష్, హర్షవర్ధన్ తదితరులు ఉన్నారు.

## సొంత గూటికి చేరిన సింగారం ఓంప్రకాష్

**అమీన్‌పూర్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో అమీన్‌పూర్‌కి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ బహుజన సమాజ్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జి సంగారం ఓంప్రకాష్ ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, తెలంగాణ మాజీ శాసన మండలి చైర్మన్ భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణల సమక్షంలో జీఎంఆర్ కన్వెన్షన్‌లో తన అనుచరులతో సొంత గూటికి చేరారు. ఈసందర్భంగా ఓంప్రకాష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డిల నాయకత్వంలో నియోజకవర్గంలో అమీన్‌పూర్ మున్సిపాలిటీలో పెద్దఎత్తున చేపట్టిన అభివృద్ధి పనులకు ఆకర్షితులపై తన సొంత గూటికి రావడం జరిగిందని తెలిపారు. ప్రధానంగా విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని, రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి గెలుపుకు ఓ సైనికుడిలా పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు యూనిస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సింగారం రాంప్రకాష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే జీఎంఆర్ సమక్షంలో సొంతగూటికి చేరుతున్న ఓంప్రకాష్

# గంగమ్మ ఒడిలోకి తరలిన దుర్గామాత

**సిద్దిపేట రూరల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** దుర్గామత నవరాత్రోత్సవాలు ముగియడంతో సిద్దిపేటలో అమ్మవారి నిమజ్జన కార్యక్రమం అంగ రంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. వాహనాలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించి అమ్మవారి శోభాయాత్ర నిర్వహిస్తున్నారు. శోభాయాత్రలో అడుగడుగున మహిళలు మంగళహారతులు పట్టి స్వాగతం పలుకుతున్నారు. అమ్మవారి శోభాయాత్రలో మహిళల కోలాటాలు, నృత్యాలు, యువకుల దరువులు చూపరులను అకట్టుకుంటున్నాయి.

**ఘనంగా అమ్మవారి శోభాయాత్ర**

భారత్‌నగర్ శివాలయం సమీపంలో శ్రీదేవి శరన్నవరాత్రోత్సవ ఉత్సవాల్లో భాగంగా ఓం శ్రీ అసోసియేషన్ ఆధ్వర్యంలో 33వ వార్షికోత్సం సందర్భంగా ఏర్పాటుచేసిన శ్రీదుర్గామాత నవరాత్రోత్సవాలు ముగియడంతో బుధవారం అమ్మవారి శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. విద్యుత్ రంగుల దీపాలు, పచ్చని తోరణాలతో అలంకరించిన వాహనంపై అమ్మవారి శోభాయాత్ర నిర్వహించారు. భారత్‌నగర్ శివాలయంనుంచి బయలుదేరిన అమ్మవారి శోభాయాత్ర పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగింది. అడుగడుగున అమ్మవారికి మహిళలు మంగళహారులతో ఘన స్వాగతం పలికారు. భక్తులు అమ్మవారికి కట్నకానుకలు చెల్లించారు. అమ్మవారి శోభాయాత్రలో మహిళలు, యువకులు, చిన్నారులు ఏకరూప దుస్తులు ధరించి అడిన కోలాటం, నృత్యాలు, యువకుల, చిన్నారుల దరువులు చూపరులను అకట్టుకున్నాయి. కార్యక్రమంలో కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్, అసోసియేషన్ సభ్యులు కుందారం శ్రీనివాస్, చింత శ్రీనివాస్, వకులభరణం అశోక్‌కుమార్, సిద్దుల వరప్రసాద్, నాయకం కరుణాకర్, నాగేందర్, శ్రీనివాస్, సిద్దుల శ్రీనివాస్, నారోజు వెంకటచారి, గట్టయ్య, భైరయ్య, యాదయ్య, వడ్డెపలి సూర్యనారాయణ, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

నృత్యాలు, కోలాటాలతో ఆకట్టుకుంటున్న మహిళలు


అమ్మవారి నిమజ్జన శోభాయాత్రలో మంగళహారతులు పడుతున్న మహిళలు


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-కౌడిపల్లి ఏడీఏ పుణ్యవతి, కొంగోడ్ సొసైటీ సీఈవో సాయిరెడ్డి, ఎంపీడీవో గణేష్‌రెడ్డి**

**కొల్చారం, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని కౌడిపల్లి ఏడీఏ పుణ్యవతి, కొల్చారం మండలం కొంగోడ్ సొసైటీ సీఈవో సాయిరెడ్డి, ఎంపీడీవో గణేష్‌రెడ్డి అన్నారు. బుధవారం కొల్చారం మండలంలోని కొంగోడ్, జలాల్‌పూర్ గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయా కేంద్రాల్లో వరి ధాన్యాన్ని తూకం వేశారు. ఈ సందర్భంగా ఏడీఏ పుణ్యవతి, సీఈవో సాయిరెడ్డిలు మాట్లాడుతూ ఏ-గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2,203, బీ-గ్రేడ్ ధాన్యానికి రూ.2,183 ప్రభుత్వం చెల్లిస్తుందని, రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కుకునూరి మంజుల సత్యనారాయణగౌడ్, ఏపీవో మైపాల్‌రెడ్డి, ఏఈవోలు ప్రతిభ, వినిత భవాని, ఎంపీవో లక్ష్మీ నర్సింలు, కొంగోడ్ సొసైటీ చైర్మన్ కృపాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ గంపల లక్ష్మయ్య, డైరెక్టర్లు దుర్గాగౌడ్, గోపాల్, మానిటరింగ్ అధికారి భరత్ కట్ల, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ నాయిని సత్యనారాయణ, శేషగిరి, నాయిని సిద్ధిరాములు, నాయిని సుధాకర్, వెంకట నర్సింలు, సర్పంచి కర్రె లచ్చయ్య, సత్యాగౌడ్, నాయిని రాములు, మంజరి జగమ్, వంజరి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

**రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలి**

**-తహసీల్దార్, ఎంపీడీవో, సర్పంచి**

**కొల్చారం, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని, దళారులను నమ్మవద్దని అని కొల్చారం తహశీల్దార్ గఫార్ మియా, ఎంపీడీవో గణేష్‌రెడ్డి, సర్పంచి మానస శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవవారం కొల్చారం మండల పరిధిలోని సంగాయిపేట గ్రామంలో మంజీర వ్యవసాయ సహాయ ఉత్పత్తిదారుల సంఘం రైతు సేవా కేంద్రం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ గఫార్‌మియా, ఎంపీడీవో గణేష్‌రెడ్డి, సర్పంచి మానస శ్రీనివాస్‌రెడ్డి హాజరైన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి వరి ధాన్యాన్ని తూకం వేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ గఫార్ మియా, ఎంపీడీవో గణేష్‌రెడ్డిలు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ధాన్యాన్ని ఆరబెట్టుకొని తాలులేకుండా కొనుగోలు కేంద్రాల వద్దకు ధాన్యాన్ని తరలించాలన్నారు. ప్రభుత్వం అందించే మద్ధతు ధర పొందాలని, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు చలువ పందిళ్లు, మంచినీరు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంగాయిపేట సంఘం చైర్మన్ జితేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ రమేష్, ఆర్ఐ ప్రభాకర్, ఏఈవో నిరోష, వెంకట్‌రెడ్డి, రైతులు ఉన్నారు.


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి

## నిండు మనస్సుతో ఆశీర్వదించండి : ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, నిజాంపేట, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**

నిండు మనస్సుతో మరోసారి ఆశీర్వదించాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం నిజాంపేట మండలంలోని బాచేపల్లి గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సిఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. కార్యకర్తలు నాయకులు భారస ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ పథకాల గురించి ప్రతిఇంటింటికి తెలియజేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమవత్ రాంసింగ్, పీఏసీఎస్ చైర్మన్ సంగారెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ సాయిలు, గ్రామ వార్డు సభ్యులు రాములు,గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ సంగయ్య, గ్రామ పార్టీ నాయకులు అవిటి పోచయన్న, సతీరెడ్డి, శేఖర్‌రెడ్డి, పుట్టి పెంటయ్య, జేకర్ జీవులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులే పద్మక్కను గెలిపిస్తాయి

**బీఆర్ఎస్ పార్టీ నాయకులు**

**రామాయంపేట, అక్టోబరు 25, ప్రభాతవార్త :** గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీ పాలనలో సంక్షేమం కుంటుపడిందని, స్వరాష్ట్రం ఏర్పడినతర్వాత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నాయకత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని రామాయంపేట పిఏసిఎస్ చైర్మెన్ బాదె చంద్రం, కౌన్సిలర్, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు గజవాడ నాగరాజు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ మెదక్ శాసన సభ నియోజవకర్గంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. రామాయంపేట ప్రజల చిరకాల కోరిక అయిన రెవెన్యూ డివిజన్, డిగ్రీ కళాశాల ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి చొరవతోనే సాధ్యపడిందని తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ ఫలాలు ఎలాంటి దళారి వ్యవస్థ లేకుండా నేరుగా ప్రజలకు అందుతున్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో తమ పార్టీ పూర్తి మెజార్టీతో విజయం సాధిస్తుందన్న నమ్మకం వారు వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే 400కే వంట గ్యాస్ సిలిండర్, అర్హులైన వారందరికీ ఐదు లక్షల సాధారణ భీమా, ఉచితంగా పేద వార్గలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అలే కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు ఆచరణలో సాధ్యమయ్యే పని కాదని అన్నారు.

## కొల్చారంలో దుర్గామాత నిమజ్జనం

**కొల్చారం, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లోభాగంగా నిమజ్జన కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీధర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడఉతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు మురళీధర్ యాదవ్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దుర్గాభవాని ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


దుర్గామాత నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న మురళీధర్ యాదవ్

## కెసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణ అభివృద్ధి

**సామాజిక ఉద్యమ నేత శ్రీహరియాదవ్**

**రాయపోల్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి సాధిస్తుందని సామాజిక ఉద్యమ నాయకులు పోచబోయిన శ్రీహరియాదవ్ అన్నారు. బుధవారం ఆయన రాయపోల్‌లో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టి స్వయం గౌరవం సామాజిక న్యాయము స్వయం పాలనతోనే సాధ్యమని ఆచరించి రుజువు చేసిన నాయకుడు కేసిఆర్ అని అన్నారు. టికెట్ల కేటాయింపు సైతం ఢిల్లీపై ఆధారపడి రేపు ముఖ్యమైన పీఠంలో ఎవరు కూర్చోవాలనేది నిర్ణయించేది ఢిల్లీ నాయకులు అయినప్పుడు కుర్చీల కుమ్ములాటలో ఢిల్లీ చుట్టూ తిరిగే పరిస్థితి తెలంగాణ ప్రజలు కోరుకోవడం లేదన్నారు. ఒక ముఖ్యమంత్రిని దించడానికి మరో ముఖ్యమంత్రిని కూర్చోబెట్టడం కోసం నెలకో నాయకున్ని, సంవత్సరానికో ముఖ్యమంత్రిని ఇంచార్జ్‌ల పేరుతో ఈ మట్టికి, ఈ ప్రజల ఆకాంక్షలను పట్టించుకోని ఆత్మగౌరావనికి సంబంధం లేని హస్తిన నుంచి వచ్చే నాయకులతో తెలంగాణ ప్రజలు ఏ రకమైనటువంటి స్వయం గౌరవం పొందలేరని అన్నారు.ఈ మట్టి బిడ్డలే ఇక్కడి అభివృద్ధిని నిర్ణేతలని, ఇప్పుడు అధికారం కోసం ఒక్క అవకాశం అంటూ వస్తున్న వాళ్లు ఎవరు కొత్తవారు కాదని, వారు గతంలో కుర్చీల కోసం కులం కుమ్ములాటలు, మతం చిచ్చులు రేపిన వాళ్లేనని, నిన్న గాక మొన్న కర్ణాటకలో ముగ్గురు ముఖ్యమంత్రులు మార్చిన చరిత్ర ఎకరిదైతే, 25 ఏళ్ల కింద ఇక్కడ తెలుగు నేల మీద ఒక ముఖ్యమంత్రి పదవిని మార్చడం కోసం కుర్చీల కుమ్ములాటలో కర్ఫ్యూలు, హత్యలు, హత్యాకాండలు చేయించిన వాళ్లేనని ఇట్లాంటి వారితో తెలంగాణలో సుస్థిర పాలన సాధ్యం కాదని రాష్ట్రాన్ని సాధించిన కేసిఆర్ నాయకత్వంలో మాత్రమే సర్వతోముఖాభివృద్ధి, సమగ్ర అభివృద్ధి, సుస్థిరపాలన సాధ్యమని వారన్నారు

## పోతంశెట్టిపల్లిలో దుర్గామాత నిమజ్జనం


దుర్గామాత నిమజ్జనంలో పాల్గొన్న గాలి అనిల్ కుమార్

**కొల్చారం, అక్టోబర్25 ప్రభాతవార్త:** దేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామంలో దుర్గామాత అమ్మవారి ఊరేగింపు, నిమజ్జనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మెదక్ పార్లమెంట్ ఇంచార్జి గాలి అనిల్ కుమార్, టీపీసీసీ అధికార ప్రతినిధి ఆంజనేయులుగౌడ్, కౌడిపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యెల్లుగారి శ్రీనివాస్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుల్లబోయిన మల్లేష్, దుర్గేష్, ఉపేందర్‌గౌడ్, మల్లేష్, కాంగ్రెస్ నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌డివై కాలనీలో అలాయి.. బలాయి

**మెదక్ అర్బన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలోని ఎన్‌డీవై జమ్మికుంట కాలనీలో దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని అలాయి.. బలాయి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు దసరా శుభాకాంక్షలు తెలుపుకుంటూ పండగ సంబరాలు జరుపుకున్నారు. మహిళలు, చిన్నారులు నృత్య ప్రదర్శనలు చేశారు. అనంతరం కాలనీ వాసులు అందరూ కలిసి సామూహిక భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ అధ్యక్షులు దత్తాత్రేయ కులకర్ణి, సభ్యులు తడుంగుల మాణిక్యం, భూపతిగౌడ్, నరసింహారావు, వెంకటేష్‌గౌడ్, సంతోష్, మురళి, నవీన్‌గౌడ్, మల్లేష్, దయాసాగర్, ప్రభాకర్‌రెడ్డి, వినయ్‌కుమార్, రాజయ్య, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత ఊరేగింపు..

**వెల్దుర్తి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వెంకటేశ్వర స్వామి ఆలయంలో దుర్గామాతను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం వాహనాన్ని విద్యుత్ లైట్లతో అలంకరించి, డప్పుచప్పుళ్ల, పోతరాజుల విన్యాసాల నడుమ టపాసులు పేలుస్తూ అమ్మవారిని గ్రామంలో ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో ఊరేగించారు. అనంతరం స్థానిక దేవతల చెరువులో దుర్గామాతను నిమజ్జనం చేశారు.

## రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

**-టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి**

**వెల్దుర్తి, అక్టోబర్25 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అన్నారు. బుధవారం ఉప్పులింగాపూర్ గ్రామంలో ఇటీవల గ్యాస్ సిలిండ్ పేలి మరణించిన వీరమణి, పొందరిల కుటుంబ సభ్యులను, అలాగే ప్రమాదంలో గాయపడిన వరలక్ష్మీ, శ్యామల కుటుంబ సభ్యులను టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరుగుతున్నాయని, రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే అమలు చేస్తామన్నారు. ఒకేసారి రైతులకు 2 లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహలక్ష్మీ పథకంతోపాటు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తామన్నారు. ప్రజలు కాంగ్రెస్‌ను ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, మల్లేశం, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రియాజ్ అలీ, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు హరీష్ వర్ధన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ యాదవ్, సీనియర్ నాయకులు రాజిరెడ్డి, పోతిరెడ్డి, కృష్ణాగౌడ్, వెంకట్‌రెడ్డి, శంకర్, రాములు, సంజీవరెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నెత్తుటి ధారల సజీవ సాక్ష్యం హుస్నాబాద్ అమరుల స్థూపం

**హుస్నాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త :** బిడ్డలారా మీ రొడ్డిన రక్తమింక ఇంకనివ్వ నేలలోన పరిచినది పంచె కాదు కడుపుకోత పేగులురా అంటూ హుస్నాబాద్ నడి బొడ్డున అంటూ ఈ ప్రాంతంలోని అప్పటి పీపుల్స్‌వార్ ఇప్పటి సిపిఐ మావోయిస్టు పార్టీ సాయుధ నక్సలైట్లు నేతృత్వంలో నిర్మించిన అమరుల స్థూపానికి 32 ఏళ్ల గడిచి 33 ఏడులో అడుగుపెట్టింది. ఈ ప్రాంత ప్రజలకు చెరిగిపోని రోజిది. నేటి మావోయిస్టు పార్టీ చరిత్రపుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించతగ్గరోజు హుస్నాబాద్ ఎర్రజెండాలతో ఎరుపెక్కిన రోజున వేలాది గొంతులు దిక్కులు పిక్కటిల్లేలా గర్జిస్తూ అమరులకు జోహార్లు అర్పించిన రోజు సమసమాజ స్థాపన ధ్యేయంగా పెత్తందారి భూస్వామ్య కబంధహస్తాల నుండి పీడిత ప్రజల విముక్తికోసం నమ్మిన సిద్దాంతం బాట కడదాక నడిచి అమరులు రక్తం ధారపోసిన అమరవీరులను స్మరించుకుంటూ స్మారకార్థం నిర్మించుకున్న అమరవీరుల స్థూపం ఈ నాడు ఆవిష్కరించుకున్న రోజు ఇప్పటికీ ఇక్కడి ప్రజల గుండెల్లో కదలాడుతూనే ఉంది. అది 1990 సంవత్సరం అక్టోబరు 25 చైనా దేశంలోని తియాన్మెన్‌స్క్వేర్ స్థూపం తర్వాత అతి పెద్దదైన హుస్నాబాద్ అమరవీరుల స్థూపం ఆసియా ఖండంలోనే రెండవ అతిపెద్దదిగా ఖ్యాతిని గడించింది.

**88 అడుగుల ఎత్తులో అమరుల స్థూపం...**

పీపుల్స్‌వార్ ఉద్యమానికి ఆటుపోట్లుగా సాక్షిగా నిలుస్తుందని భావించిన అప్పటి నక్సలైట్లు అమరులస్థూపాన్ని నిర్మించారు. కానీ అది శత్రువు కంటిలో నలుసుగా మారి పదేళ్ల కాలంలోనే స్థూపం నేలమట్టమైంది. కూలిన శిథిలాల మధ్యకు వెళ్లిన ప్రజలకు తెలియని ఒక భావోద్వేగం గౌరవంతో కూడిన భయం చెట్టంత కొడుకుని పోగొట్టుకున్న ఆందోళన గోచరిస్తుంది. 1989 నుంచి ఏడాదిపాటు అప్పటి పీపుల్స్‌వార్ ప్రతినిధులు,సానుభూతిపరులు మిలిటెంట్లు రైతులు కూలీలు గ్రామాల్లో తరుగుతూ పైసా పైసాను పోగుచేసి 1972 నుండి 89 మధ్యకాలంలో రాజ్యం జరిపిన కాల్పుల్లో అమరులైన 88 మంది పీపుల్స్‌వార్ అమరవీరుల స్మారకస్థూపం హుస్నాబాద్ పట్టణంలోని అక్కన్నపేట రహదారిలో ఎత్తైన ప్రదేశంలో 88 అడుగుల ఎత్తులో నిర్మించారు.అప్పటి పీపుల్స్‌వార్ జిల్లా కార్యదర్శి సందవేని రాజమౌళి అలియాస్ ప్రసాద్ ఆధ్వర్యంలో అమరుల స్థూపం నిర్మాణం జరిగింది. ఇందుకు రూ. 12 లక్షలతో రాజస్థాన్ రాష్ట్రం నుంచి నల్లటి గ్రానైల్ రాయిని తెప్పించి స్థూపానికి అమర్చారు.దీనిపై 110కిలోల బరువు కల భారీ ఆకారంతో సుత్తి కొడవలిని చేయించి పైన అమర్చారు. నల్లటి స్థూపం పైన ఎర్రటి సుత్తికొడవలి ఎంతో ఆకర్షణగా చూపరులను కట్టిపడేసే విధంగా తీర్చిదిద్దారు. 1989 నుండి ఏడాదిపాటు ఈ ప్రదేశం విప్లవ నినాదాలతో గీతాలతో మారుమోగిపోయింది. పనితోనే పాట పాడుతూ సామూహిక భోజనాలు చేస్తూ ప్రజాకోర్టులతో ఈ ప్రాంతం ఎంతో సందడిగా మారింది. స్థూపం నిర్మాణ సమయంలో పందిల్ల గ్రామానికి చెందిన బొమ్మగాని నారాయణ ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. 88 అమరుల పేర్లను స్థూపం అడుగు భాగంలో చెక్కించారు.అప్పటి ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా వెరవకుండా స్థూపం నిర్మాణం కొనసాగించి పూర్తి చేశారు.

**ఆవిష్కరణ సమయానికి అడ్డంకులు లేకుండా అధికారుల కిడ్నాప్‌లు**

హుస్నాబాద్ పీపుల్స్‌వార్ నిర్మించిన అమరవీరుల స్థూపం ఆవిష్కరణకు ప్రభుత్వం అభ్యంతరం తెలపడంతో ఆ సమయంలో హుస్నాబాద్‌లో విధుల్లో ఉన్న ప్రభుత్వోదుగులైన వయోజన విద్య ప్రాజెక్టు డైరెక్టర్ శేషకుమార్, విద్యుత్ శాఖ ఏఈ బాల్‌లింగారెడ్డి, హుస్నాబాద్ తహసీల్దార్ రాజమౌళిలను కిడ్నాప్ చేసి ఆవిష్కరణకు ప్రభుత్వం అడ్డంకులు నస్పష్టించ వద్దంటూ డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో హుస్నాబాద్ అమరవీరుల స్థూపం ఎర్రజెండాల సాక్షిగా ఆవ్కిరణ జరిగింది. ఈ ఆవిష్కరణకు విప్లవ రచయిత సంఘం నాయకులు వరవరరావు, బాలగోపాల్, శ్రీమన్నారాయణ, ప్రజాయుద్ధనౌక గద్దర్ హాజరై ఆవిష్కరంచారు. స్థూపం పోరుబాలో అమరుడైన పులి రాములు తండ్రి పులి మల్లయ్య స్థూపాన్ని ఆవిష్కరించారు. హుస్నాబాద్ ప్రాంతానికి ఎంతో వన్నె తెచ్చిన స్థూపం పర్యాటకులను ఆకర్షించి ఎందరినో ఇక్కడికి రప్పించింది. స్థూప సందర్శనకు వేర్పాటువాద సంస్థ అయిన జెకెఎల్‌ఎఫ్ నాయకులు యాసీన్‌మాలిక్, కెన్యా రచయిత గూగీయావాథింగో, అనంతరం స్థూపం సందర్శనకు విచ్చేస్తున్న విషయంపై పీపుల్స్‌వార్‌కు మద్దతు ఇస్తున్నారనే నెపంతో 180 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. అనంతరం ఎలాంటి సాక్ష్యాధారాలు లేని కారణంగా కేసులను కోర్టులు కొట్టివేసాయి.

**2000 సంవత్సరంలో కూల్చివేత...**

పీపుల్స్‌వార్ ఉద్యమం తీవ్రమైన తరుణంలో 1991 డిసెంబర్ 19న అక్కన్నపేటమండలం రామవరం గ్రామంలో పీపుల్స్‌వార్ నక్సలైట్లు మందుపాతర పేల్చిన ఘటనలో అప్పటి సిఐ యాదగిరి, హుస్నాబాద్ ఎస్ఐ జిల్లా జాన్‌విల్సన్ మరి కొందరు మృతి చెందడంతో ఇందుకు ప్రతీకారంగా పోలీసులు స్థూపాన్ని పాక్షికంగా ధ్వంసం చేసారు. హుస్నాబాద్‌లో ఏ సంఘటన జరిగినా పోలీసులకు ఈ స్థూపం వారి కళ్ల ఎదుటే మెలిగేది. ఈ నేపథ్యంలో హుస్నాబాద్ పట్టణంలోనే ఉన్న అప్పటి మాజీ శాసన సభ్యులు బొప్పరాజు అక్ష్మీకాంతారావు ఇంటిని నక్సలైట్లు పేల్చివేయడంతో పోలీసులు గ్రీన్‌టైగర్స్ పేరిట డిటోనేటర్లు అమర్చి పూర్తిగా స్థూపాన్ని నేలమట్టం చేసారు. భౌతికంగా స్థూపం నేలమట్టమైనా భావితరాలకు ఈ శిథిలాలు అమరులైన పోరాటవీరుల త్యాగాలకు సాక్షీభూతంగా నిలుస్తూ జ్ఞాపకం చేస్తూనే ఉంటుంది.


అమరవీరుల సాక్షీభూతంగా నిలిచన స్థూపం

**స్థూపం స్థలంలో రియల్ ఎస్టేట్ ....!**

అమరవీరుల త్యాగాలకు స్మారకంగా నిలిచిన స్థలంలో స్థూపం ధ్వంసంకావడంతో ఇక అక్కడి భూములను రియల్టర్లు బేరంచేసి విక్రయాలకు పాల్పడుతున్నారన్న విషయంపై ఇటీవల విప్లవసంస్థలు ఆరా తీసినట్లు సమాచారం.



అమ్మవారి పూజల్లో ఊరేగింపుగా వెళ్తున్న సర్పంచ్ రాజు నాయక్ గిరిజనులు

## వైభవంగా దుర్గా మాతకు పూజలు

### తాటిగడ్డ తండాలో పండగ వాతావరణం

**నందిగామ అక్టోబర్25,ప్రభాతవార్త :** దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు అందుకున్న దుర్గామాతకు మంగళవారం రాత్రి నందిగామ మండలం చాకలిధనిగుట్ట తండా సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు చేశారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయం ఉట్టిం పడే రీతిలో వేడుకలు జరుపుకున్న తీరు పండగ వాతావరణం తలపించింది. వేడుకల్లో భాగంగా ధన్‌సింగ్ తండా, తాట్టిగడ్డ తండా ,బండగుంట తండాలతో పాటు ఆయా ప్రజలు ఇష్టదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్‌తో పాటు దుర్గామాతకు పూజలు మొక్కబడులు తీర్చుకున్నారు.

## చేగూరులో బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

### -వీర్లపల్లి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన నాయకులు



చెగూరు గ్రామంలో బీఆర్ఎస్ వీడి కాంగ్రెస్‌లో చేరిన యువకులు

**నందిగామ అక్టోబర్25,ప్రభాతవార్త :** ఏఐసిసి అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ ,బిజెపి పార్టీల నుండి గంప గుత్తలాగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. నందిగామ మండలం చెగూరు గ్రామంలో పసుల బుచ్చయ్య, కారటి నర్సింహా ఆధ్వర్యంలో బుధవారం బీఆర్ఎస్,బిజెపి పార్టీలను వీడి కాంగ్రెస్ పార్టీ చేరారు.పార్టీలో చేరిన వారిలో ఎం.నరేష్, ఎం.భాస్కర్,బండ కుమార్,ఎం.అశోక్,మరికల్ శ్రీనుఅన్నారం శ్రీను, హరికృష్ణ,బీమయ్య,జంగయ్య,రమేష్,నవీన్ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో మంకాల శ్రీశైలం,ఆవుల శివ,రాజశేఖర్, ఎర్రోళ్ల ప్రవీణ్,పబ్బె సుధాకర్,గూన్‌గూరి రాజశేఖర్,కావలి శంకర్, పబ్బె విజయ్,ఎర్రోళ్ల ప్రవీణ్,జంగ పవన్,తదితరులు పాల్గొన్నారు.

## జనచైతన్యసేవాసమితి దసరా వేడుకలు-రావణదహనం

### గురుకుల్ మైదానం జనంతో కిటకిట..అలాయ్‌బలాయ్



ఘట్‌కేసర్ గురుకుల్‌లో దసరా శమీపూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్



గురుకుల్ మైదానంలో రావణ దహనం నిర్వహిస్తున్న దృశ్యం

**ఘట్‌కేసర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లోని గురుకుల్ మైదానం దసరా వేడుకలు అట్టహాసంగా జరిగాయి. జనచైతన్య సేవాసమితి- యువజనసంఘాలు, శ్రీభవాని నవరాత్రి ఉత్సవ ఆధ్వర్యంలో ఇక్కడ ఉత్సవాలను భారీస్థాయిలో నిర్వహించారు. దసరా సందర్భంగా మైదానంలో విద్యుత్ దీపాలు, పెద్ద టీవీ ప్రదర్శన, జమ్మిచెట్టుపూజ, అలయ్‌బలయ్, రావణదహనం తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. వందలాది మంది ఘట్‌కేసర్ గ్రామస్తులు చేరుకొని దసరా వేడుకల్లో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్‌లు పాల్గొని జమ్మిచెట్టుకు అర్చకుల మంత్రోచ్చారణాల మధ్య ప్రత్యేక పూజలు చేశారు. వేడుకల్లో భాగంగా ఆకాశంలో వివిధ రకాల బాణాసంచాల శబ్దాలు, మిరుమిట్లు గొల్పిన కాంతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భారీ 50 అడుగుల రావణ ప్రతిమను తయారుచేసి బాణాసంచా శబ్దాలు, ఆకాశంలో తరాజువ్వల కాంతుల నడుమ రావణుడి ప్రతిమను లంకను దహనం చేశారు. వివిధ రకాలుగా మిరుమిట్లు గొల్పిన పలు భాణాసంచాలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం అలయ్‌బలయ్ కార్యక్రమం జరుగగా ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రజలను అలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపి కార్యక్రమం నిర్వహించినందుకు మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్‌ను అభినందించారు. మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, కౌన్సిలర్లు కడుపోల్ల మల్లేశ్, బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్, సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి నర్రి శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్ ఆర్.యాదగిరియాదవ్, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, బొక్క ప్రభాకర్‌రెడ్డి, నాయకులు అంజనేయులు, పొన్నయ్య, వెంకటయ్య, బర్ల రాధాకృష్ణ, నర్సింగ్‌రావు, శశిధరణ్, మాధవరెడ్డి, జేసీఎస్‌ఎస్ కార్యదర్శి సార శ్రీనివాస్‌గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి సురేశ్, సభ్యులు ఆర్.రాంచందర్, అబ్దుల్‌ఖయ్యూమ్, వీరేందర్‌యాదవ్, బర్ల శివకుమార్, సురేశ్‌యాదవ్, సుధాకర్ పాల్గొన్నారు.

## చౌదరిగూడ మాజీ సర్పంచ్ వరలక్ష్మి నర్సింహ్మా కాంగ్రెస్‌లో చేరిక

**ఘట్‌కేసర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ మాజీ సర్పంచ్ నక్క వరలక్ష్మి నర్సింహ్మా బుధవారం కాంగ్రెస్‌పార్టీలో చేరారు. అధికార బీఆర్ఎస్‌పార్టీకి గుడ్‌బై చెప్పి తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. చౌదరిగూడ వెంకటాద్రిటౌన్‌షిప్ నుంచి ఆమె కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర వ్వహించి మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈసందర్భంగా చౌదరిగూడ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కట్ట అంజనేయులుగౌడ్ ఆధ్వర్యంలో చేరగా సుధీర్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

# జిన్నారంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్



బిఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**పటాన్‌చెరు, అక్టోబర్ 25,ప్రభాతవార్త:** సీఎం కేసీఆర్ నాయకత్వంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రతిపక్ష పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ 100 సీట్లు కైవసం చేసుకుటుందని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం పటాన్‌చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వైస్ ఎంపీపీ గంగు రమేష్, ఖాజిపల్లి ఎంపీటీసీ ఆకుల భార్గవ్, బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ ఓం ప్రకాష్, తదితరులు ఎమ్మెల్యే ఎంజీఆర్, శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా పార్టీ కండువాలె కప్పి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మెనిఫెస్టోలు తయారు చేయడమే తప్ప అమలు చేసిన చరిత్ర లేని కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. 2009 అసెంబ్లీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోను ప్రకటించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామిని అమలు చేయలేదని విమర్శించారు. నేడు అదే పంథాలో కొనసాగుతూ ప్రజలను మోసం గించడానికి మరోసారి ఓట్లను అడుగేందుకు బయలుదేరారని దుయ్యబట్టారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో పదేళ్ల కాలంలో 9వేల కోట్ల రుపాయలతో అభివృద్ధి పనులు చేపట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి పూర్తి పారదర్శకతో సంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నారు. రాబోయే 40 రోజుల్లో పాటు ప్రతి కార్యకర్త పార్టీ విజయానికి సంపూర్ణ సహకారం అందిస్తూ విషయంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేవారు. త్వరలోనే బిఆర్ఎస్ పార్టీలోకి మరిన్ని వలసలు ఉంటాయన్నారు. చేరిన వారిలో కాజిపల్లి వార్డు సభ్యురాలు ఆకుల ముత్యాలమ్మ, ఊట్ల మాజీ వార్డు సభ్యులు బిక్షపతి, ప్రవీన్‌చారి, రాంప్రకాష్, గంగు సత్యనారాయణ, గంగు వెంకటేష్, అబ్దుల్ హాఫీజ్, లక్ష్మమ్మ, జగదాంబ, బాబు, కుమార్, రాము, శ్రీను, సాయి, మహేష్, గణేష్, జితేందర్ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ విజయ్‌కుమార్, జడ్పీటీసీ సుప్రజావెంకట్‌రెడ్డి, గుమ్మడిదల జడ్పీటీసీ కుమార్‌గౌడ్, గూడెం యాదమ్మ, మహిపాల్‌రెడ్డి కార్పోరెటర్లు పుష్ప,నగేష్ యాదవ్,మెట్టు కుమార్, సింధు,ఆదర్శ్ రెడ్డి, అమిన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, వెంకటేష్ గౌడ్, మాజీ కార్పోరేటర్ అంజయ్య, గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిన్నారం మండల అధ్యక్షులు రాజేష్, అమిన్‌పూర్ మున్సిపల్ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.



బంట్వారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

## నేను లోకల్.. నన్నే గెలిపించండి

### కాంగ్రెస్ అభ్యర్థిని నమ్మి మోసపోవద్దు

### ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

**బంట్వారం,అక్టోబరు 25, ప్రభాతవార్త;** బంట్వారం : నే ు లోకల్ అభ్యర్థిని నన్నే గెలిపించాలని ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. సాధారణ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని మంగ్రాస్‌పల్లి, రొంపల్లి, బంట్వారం, సలబత్తాపూర్ ,గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ఊరు గాని మన పల్లె గాని కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికల్లో ఓట్లు వేయమంటూ వస్తున్నాడని ఆయన మాటలు ఎట్టి పరిస్థితుల్లో నమ్మి మోసపోవద్దన్నారు. ఇప్పటికే రెండుసార్లు నమ్మి ఓట్లు వేస్తే గెలిచి, అభివృద్ధి చేయలేదని చెప్పుకొచ్చారు. తా ు ఇదే జిల్లా ుండి వచ్చిన వాడినని ఎలాంటి అభివృద్ధి అయినా మనం చేసుకుందామని చెప్పారు. ఇందుకు మీరు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి న ్న గెలిపించాలని కోరారు. కెసిఆర్ ప్రభుత్వం ఇప్పటికే ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసిందని చెప్పుకొచ్చారు.అందులో పింఛన్ల పెంపు, రైతులకు నిరంతర విద్యుత్, రైతు బీమా, రైతుబంధు, ఇలాంటి పథకాలు తెచ్చి రైతులకు అండగా నిలిచిందన్నారు. ఈసారి మరొకసారి గెలిపిస్తే పింఛన్ల ు విడతలవారీగా 6000 చేస్తామని, అసైన్మెంట్ భూములకు పట్టాలిస్తామన్నారు. అసైన్మెంట్ పట్టాలు ఇవ్వడంతో రైతులు తమ అవసరం మేరకు భూముల ు అమ్ముకోవచ్చని అదేవిధంగా కొనవచ్చునని అన్నారు. ఇదే కాక ప్రస్తుతం ఇస్తున్న రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేసేందుకు కేసిఆర్ హామీ ఇచ్చారన్నారని వారు పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి చందు సింగ్ నాగరాజ్ సుధాకర్ గౌడ్, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పై తిరగబడ్డ బీసీ బంద్, గొర్రెల లబ్ధిదారులు



బంట్వారం మండల కేంద్రంలో బీసీ బందు ,గొర్రెలు పంపిణీ ఏమైంది అని వికారాబాద్ ఎమ్మెల్యేను నిలదిస్తున్న బీసీబంధు, గెర్రెలు బంధు అబ్దిదారులు

**బంట్వారం,అక్టోబరు 25, ప్రభాతవార్త;** బంట్వారం మండలంలో మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రొంపల్లి, బంటారం,లో పర్యటించిన వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌పై గొల్ల కురుమలు బీసీ బంద్ లబ్ధిదారులు తిరగబడ్డారు. తమకు అన్ని అర్హతలు ఉన్నా బిసి బందులో మోసం చేయడం ఏంటని మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి ఎమ్మెల్యే ప్రచారానికి ఆటో అడ్డుపెట్టి తిరగబడ్డాడు. బిసి బందులో తన పేరున లక్ష రూపాయల చెక్కు వచ్చినప్పటికీ కొందరు తన ు కాంగ్రెస్ వ్యక్తి అంటూ చెక్కు ఇవ్వలేదని, ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వ పథకాల్లో పార్టీల పేరు పెట్టి లబ్ధిదారులకు మోసం చేయడం నీ పార్టీ లక్ష్యమా అంటూ ప్రశ్నించారు. దీంతో పార్టీ కార్యకర్తలు లబ్ధిదారుల మధ్య కొంతవరకు గొడవలకు దారితీసింది. దీంతో స్థానికులు పోలీసులు కల్పించుకొని విషయాన్ని సర్దుమనిగించారు. ఇదే రీతిలో రొంపల్లి గ్రామంలో గ్రామానికి చెందిన సుమారు 40,మంది మంది గొల్ల కురుమలు ఎమ్మెల్యేకు ప్రశ్నించేందుకు వెళ్లగా సమయం ఇవ్వలేదు తన ప్రచారాన్ని ముగించుకొని వెళ్తుండగా తాము కట్టిన గొర్రెల డీడీల ు ఏం చేశారని ప్రశ్నించగా పక్కన ుండి తప్పుకుంటూ ఎమ్మెల్యే ఆనంద్ వెళ్లిపోయాడు. రెండో విడత గొర్రెలు పంపిణీ చేస్తామని చెప్పడంతో ఒక్కొక్కరుగా 40, వేల రూపాయల ు డిడి రూపంలో ప్రభుత్వానికి చెల్లించామని ఇప్పటివరకు గొర్రెలు పంపిణీ చేయకపోవడం ఏంటని అడ్డుపడ్డారు. ప్రభుత్వంలో మీరే ఉన్నారు.కాబట్టి మీరే సమాధానం చెప్పాలని పట్టుబట్టారు. దీనికి ఎమ్మెల్యే ఎలాంటి సమాధానం కానీ, సంజాయిషీ ఇచ్చుకోకుండానే వెళ్లిపోయాడు దీంతో కొంతవరకు గొల్ల కురుమలు కార్యకర్తల మధ్యన మాట మాట పెరిగి తోపులాటకు దారితీసింది. స్థానిక నాయకులు చందు సింగ్ శ్రీకాంత్ రెడ్డిలు గొల్ల కురుమల ు సముదాయించి పంపారు.



టీసీబంధు ఏమైందంటూ ఎమ్మెల్యే ప్రచారాన్ని రోడ్డు మధ్యలో ఆటో అడ్డుపెట్టిన లబ్ధిదారులు



తూంకుంటలో విలేకరులతో మాట్లాడుతున్న మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి,పాల్గొన్న నాయకులు

## 27న తూంకుంటలో శామీర్‌పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ సమావేశం

### మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి

**శామీర్‌పేట, అక్టోబరు 25, ప్రభాతవార్త**

ఈ నెల 27వ తేదీన మధ్యాహ్నం శామీర్‌పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం తూంకుంటలో జరుగుతుందని పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి కోరారు. బుధవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని మొగుళ్ల వెంకట్‌రెడ్డి పంక్షణ్‌హాల్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల, తూంకుంట మున్సిపాల్టీకి సంబంధించి కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల సమావేశం 27న మధ్యాహ్నం 1గంటకు జరుగుతుందని పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. మేడ్చల్ ఉమ్మడి మండల కాంగ్రెస్ సమావేశం ఉదయం 10గంటలకు మేడ్చల్‌లో ఏర్పాటు చేశామని, మధ్యాహ్నం 1గంటలకు శామీర్‌పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ సమావేశం తూంకుంటలోని మొగుళ్ల వెంకట్‌రెడ్డి పంక్షణ్‌హాల్‌లో జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరు కూడ పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే ఎం,సుధీర్‌రెడ్డి, జడ్పీకాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ఎస్.హరివర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్‌లు ఈ సమావేశాలకు విచ్చేస్తున్నట్లు ఏ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఇక రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ పథకాల మెనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకవెళ్లటం జరుగుతుందని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అదికారంలోకి రావాలని కోరుకుంటున్నారని జి.వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షులు ఊరడి వెంకటేశ, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ నాయకులు జనార్దన్‌రెడ్డి, తుర్కపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు జి.రాజయ్య. తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బరిలో మేము ఉన్నామోచ్...!






**షాద్‌నగర్, అక్టోంబర్ 25, (ప్రభాతవార్త) :** ఎన్నికలు సమీపిస్తున్నాయి అంటే చాలు చోటమోట నాయకులు, కొద్దిగా పేరున్న నాయకుల తీరు అంతా ఇంతా ఉండదు... తామే ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని, పార్టీ తమకే టికెట్టు ఇస్తుందని శతవిధాల ప్రయత్నాలు చేస్తారు. లేదా గెలిచే అభ్యర్థిని మేమే డిక్లర్ చేసే లేవల్‌లో ఉన్నామంటూ ప్రచారాలు చేస్తారు. తీరా పార్టీ అసలు అభ్యర్థులను డిక్లేర్ చేసిన తరువాత కథ ఉల్టా షురూ చేస్తారు...

### సోషల్ మీడియాలో అంతా ఉల్టా...

సోషల్ మీడియా పుణ్యామా అంటూ... ప్రస్తుత తరుణంలో ప్రజలకు అసలు నాయకులు ఎవరో చోటమోట నాయకులు ఎవరో పూర్తిగా తెలియకుండా పోతుంది. తమ వెంట ఉండే కొద్ది మందిని చూసుకొని ఏవో కార్యాక్రమాలు చేస్తారు... నాలుగు ఫోటోలు దిగి సోషల్ మీడియాలో పోస్టులు పెడుతారు... ఇక అంతా హల్‌చల్ చేస్తూ అసలు నాయకులకు దడ పుట్టించాలని చూస్తారు. ఎన్నికల్లో తామే నిలబడుతామని, అభ్యర్థికి తమ సపోర్టు ఇవ్వబోమని ఏవేవో జిమ్మిక్కులు చేసి అసలు అభ్యర్థి కంట్లో పడాలని, అధిష్టానం దృష్టిలో పడాలని చూస్తారు... తమ వెంట వందలాది మంది నాయకులు ఉన్నారు వారి కోరిక మేరకు తామే రెబల్స్‌గా పోటీ చేస్తామని ప్రజల్లో కార్యక్రమాలు ముమ్మరం చేస్తారు...

### అంతా అందుకేనా....?

హల్‌చల్ చేసే ఇలాంటి చోటామోట నాయకుల తీరుతో అసలు పార్టీ అభ్యర్థులు పరేషన్ పడాలో లేక నవ్వుకోవాలో తెలియని పరిస్థితి. కేవలం ఎన్నికల సమయంలోనే పార్టీలో పనిచేసే ఇలాంటి నాయకుల ప్రభావం పార్టీపై పెద్దగా ఉండదు. కానీ సామాన్య కార్యకర్తల్లో కొంత మందిని తమ వెంట తిప్పుకుంటూ కొన్ని కార్యక్రమాలు చేస్తూ నియోజకవర్గం మొత్తం తమ ఆదీనంలోనే ఉందనే భ్రమలో ఉంటారు. హల్‌చల్ చేస్తే అభ్యర్థి పట్టించుకోని ఎదో ఆశ చూపించాలి లేదంటే జిమ్మిక్కులు, మ్యాజిక్‌లు చేసేసి ష్...! గప్‌చుప్ సాంబర్ బుడ్డి అన్నట్లు అనుకున్నది వచ్చిన తరువాత నమ్ముకున్న కార్యకర్తలను నట్టేటా ముంచేస్తారు. ఎంచక్కా చెక్కేస్తారు... ఇలాంటి తంతు ప్రతి ఎన్నికల సమయంలో చూస్తున్నదేగా అంటున్నారు రాజకీయ విశ్లేషకులు... ఇలాంటిదే ప్రస్తుతం షాద్‌నగర్ సోషల్‌మీడియాల్లో చెక్కర్లు కోడుతున్నాయి. మరి ఓ సారి పరిశీలిస్తే...

### రెబల్స్‌గా ప్రచారం...

ప్రస్తుతం షాద్‌నగర్‌లో కొందరు నాయకులు తమ పార్టీ అభ్యర్థులకు సహకరించకుండా తాము రెబల్స్‌గా పోటీ చేస్తున్నామని సోషల్ మీడియాలో విచ్చేల విడిగా పోస్టులు చేయించుకుంటున్నారు. అది చూసి అసలు అభ్యర్థులు బయపడాలని తమ వద్దకు రావాలని వారి ప్రయత్నం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రస్తుతం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌కే ఈ రెబల్స్ తాకిడీ ఎక్కువైనట్లు స్పష్టమవుతుంది. పార్టీ టికెట్ ఆశించిన నాయకులు ప్రస్తుతం వీర్లపల్లి శంకర్ గెలుపుకు సహకరించబోమని సోషల్ మీడియా సాక్షిగా పలు పోస్టులు వెల్లడి చేస్తున్నారు. ఇది వారు చేస్తున్నారో లేక ఎవరైనా కావాలని చేస్తున్నారో తెలియదు కానీ మొత్తానికి షాద్‌నగర్ సోషల్ మీడియాలో హల్‌చల్ అవుతున్నాయి. అదేవిధంగా బీఆర్ఎస్, బీజేపీ పార్టీల్లోనూ ఈ రకం తంతు కొనసాగుతునే ఉంది.. మరీ ఇలాంటి నాయకులకు అసలు నియోజకవర్గం మీద ఎంత పట్టు ఉందన్నదే ప్రస్తుతం తలెత్తున్న ప్రశ్న.. ఉదాహరణాకు ఓ ఇద్దరి చర్చలు ఇలా....



చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంను ప్రారంబీంచిన చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్ధి పామెన బీంభరత్

## చేవెళ్లలో కాంగ్రెస్ జెండాను ఎగరడం ఖాయం

### చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి పామెన బీంభరత్ దీమా

**చేవెళ్ల, అక్టోంబరు 25, ప్రభాతవార్త**

రానున్న ఎన్నికల్లో చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని, కాంగ్రెస్ జెండాను ఎగురవేసేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలని చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్ధి పామెన బీంభరత్ దీమా వ్యక్తం చేశారు. బుదవారం చేవెళ్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం స్థాయి కార్యాలయంను ప్రారంబీంచారు. తంగడ్‌పల్లి, మల్కాపూర్ గ్రామానికి చెందిన సుమారు 150 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్బంగా చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్ధి పామెన బీంభరత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపె లక్ష్యంగా ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలన్నారు. చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీకి తీరుగులేదని, తెలంగాణలో దోరల పాలనకు చమరగీతం పాడాలన్నారు. రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే నని, సోనియా గాంధీ ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తిసుకువెల్లాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, బిఆర్ఎస్‌ను చిత్తుగా ఓడించేందుకు నడుంబీగించాలన్నారు. కాంగ్రేస్ పార్టీ ప్రజల కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని, రైతులకు ఏకకాలంలో రైతురుణమాఫీని చేసిన ఘనత కాంగ్రేస్ పార్టీకే సాద్యమన్నారు.ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటి అద్యక్షుడు చింపుల సత్యనారాయణరెడ్డి, చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజ, సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, గోనే ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాద్యక్షుడు ఆగిరెడ్డి, నాయకులు పడాల రాములు, పార్టీ అద్యక్షుడు వీరేందర్‌రెడ్డి, పిసిసి సభ్యులు జనార్ధన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్,మదుసూదన్‌గుప్తా, మాజీ ఉప సర్పంచ్ టెకులపల్లి శ్రీనివాస్, మండల కాంగ్రేస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, మండల మహిళ అద్యక్షురాలు దేవర సమత, బండారి వెంటక్‌రెడ్డి, పెండ్ల మధుసూదన్‌రెడ్డి, ప్రభాకర్, పాండు, యువజన కాంగ్రేస్ అసెంబ్లీ అద్యక్షుడు గుడుపల్లి పెంటారెడ్డి, ఓబిసి సెల్ అద్యక్షుడు సూర్యపేట శ్రీనివాస్, యువజన నాయకుడు మద్దేల శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గోన్నారు.

## రేపు ఉమ్మడి జిల్లా ఎస్‌జిఎఫ్ పోటీలు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** ఈనెల 27న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-14, అండర్-17 బాలుర, బాలికల జూడో, అర్చెరీ, ఫెన్సింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవదర్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి డి.వినోద్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మేడ్చల్ జిల్లా హకీంపేట్‌లోని స్పోర్ట్స్ స్కూల్ మైదానంలో పలు పోటీలను నిర్వహిస్తున్నామని జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్ పిజికల్ డైరెక్టర్స్ గమనించాలని ఆయన సూచించారు. క్రీడాకారులకు సంబంధించిన ఆధార్‌కార్డు, బోనాఫైడ్, ఎలిజబిలిటీ ఫారాలు ఫోటోలతో పాటు ప్రధానోపాధ్యాయుల సంతకాలు తీసుకొని ఈనెల 27ర ఉదయం 8:30 గంటల లోపు పంపించేవిధంగా పిడీలు చర్యలు తీసుకోవాలని ఇతర వివరాలకు వినోద్‌కుమార్ 837446181, చెన్నక్రిష్ణారెడ్డి 9848629132, నర్సింహులుయాదవ్ 8247511591కు సంప్రదించాలని వినోద్‌కుమార్ పేర్కొన్నారు.

## చెక్‌పోస్టుల వద్ద తనిఖీల్లో పట్టుబడ్డ నగదు

### ధృవపత్రాలు పరిశీలించాక వాపస్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 25, ప్రభాతవార్త**

ఎన్నికల కోడ్ సందర్భంగ జిల్లా వ్యాప్తంగ ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద పట్టుబడ్డ నగదు, ఆభరణాలు తరలింపుపై విస్తృతంగ తనిఖీలలో స్వాధీనం చేసుకున్న వాటిలో దృవపత్రాలు పరిశీలించాక 2కోట్ల11లక్షల80వేల761రూపాయలు గ్రీవెన్స్ కమిటీ అధికారులు తిరిగి వాపస్ చేశారని మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల నేపథ్యం లో జిల్లా వ్యాప్తంగ పలు చోట్ల తనిఖీలు నిర్వహించిన సమయంలో అధికారులు, పోలీసులు స్వాధీనం చేసుకున్న 104ధరఖాస్తులకు సంబంధించి రూ. 3కోట్ల 49లక్షల92వేల241రూపాయల సొత్తును స్వాధీనం చేసుకోగా మేడ్చల్ జిల్లా గ్రీవెన్స్ కమిటీ అధికారులు అన్ని రకాల దృవపత్రాలు పరిశీలించి రూ.2,11,80,761తిరిగి వారికి అప్పగించారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మంగళవారం వరకు జిల్లా ఫిర్యాదుల కమిటీ (గ్రీవెన్స్ కమిటీ) పరిశీలించి తగిన ఆధారాలు,పత్రాలు చూపించిన వారికి సంబంధించి రూ.2,11,80,761 రూపా యలు నగదు అప్పగించారని ఆయన వివరించారు. జిల్లా వ్యాప్తంగ కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి అధికారులు,పోలీసులు వాహనాలు, తదితర తనిఖీలు చేపట్టటం, బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రత్యేకంగ నిఘా ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఐదు కేసులకు సంబంధించి ఎఫ్ఐఆర్ నమోదు కాగ అందుకు సంబంధించిన నగదు రూ.28.18లక్షలు ఉన్నాయని, సెక్యూరిటీ ఇతర ధరఖాస్తులకు సంబంధించి 34పెండింగ్‌లో ఉన్నట్లు, అందుకు సంబంధించి రూ. 1కోటి9లక్షల 93వేల 480నగదుకు సంబంధించి దృవీక రణ పత్రాలు అందచేయాల్సి ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ విషయంలో కేసు విచారణ కొనసాగుతుం దని అన్నారు. జిల్లా వ్యాప్తంగ ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద తనిఖీల్లో నగదు, బంగారం ఇతర వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకుంటున్నట్లు తెలిపారు. సామాన్యులు ఇబ్బందులు పడాల్సి రావద్దని స్వాధీనం చేసుకున్న సొత్తును పరిశీలనకు జిల్లా ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేసి అందులో జిల్లా స్థాయి అధికారులకు పూర్తి బాధ్యతలు అప్పగించినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల ప్రవర్తన,నియమావళి ప్రకారం రూ.50వేల కన్నా ఎక్కువ నగదు తరలించరాదని అన్నారు. పట్టుబడిన నగదుకు అన్ని రకాల రశీదులు, తగిన సాక్ష్యాధారాలతో తిరిగి తీసుకునేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఎఫ్-12లో ఏర్పాటు చేశామని, దీనికి కన్వీనర్‌గా జిల్లా సహకార అధికారి శ్రీనివాస్‌మూర్తి(ఫోన్ నెంబరు 9100115724), డిటిఒ నర్సింహరావు (779993 4204), జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి పద్మజారాణి(7330999280)లో వారిని సంప్రదించవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు.